# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 24, మార్చి 2025 | 16 పేజీలు


## ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు



మంత్రి పొన్నం ప్రభాకర్

2లో..




2లో..

# డిలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం

## జనాభా నియంత్రణ పాటిస్తే సీట్లు తగ్గిస్తారా : మాజీ మంత్రి కేటీఆర్

**కరీంనగర్ టౌన్,ప్రభాత వార్త:** డిలిమిటేషన్ దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) అన్నారు.జనాభా నియంత్రణ పాటిస్తే ఆ రాష్ట్రాల్లో పార్లమెంట్ సీట్లు తగ్గిస్తారా అని ప్రశ్నించారు.. ఆదివారం కరీంనగర్‌లో ఆయన పర్యటించారు. కరీంనగర్ బైపాస్ రోడ్డులోని వికన్వెన్షన్‌లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా ముఖ్య కార్యకర్తలతో ఆయన సమావేశం అయ్యారు.వచ్చే నెల 27న బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల సన్నాహక సమావేశంలో కేటీఆర్ పాల్గొని కార్యకర్తలకు, నేతలకు దిశానిర్దేశం చేసారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పదమూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ముఖ్య కార్యకర్తలు,ఈ సమావేశానికి హాజరయ్యారు.వరంగల్ లో వచ్చే నెల 27 వ తేదీన జరిగే పార్టీ రజతోత్సవ వేడుకల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.

ఇప్పటికే కేటీఆర్ సూర్యాపేటలో పర్యటించిన సంగతి తెలిసిందే. వరుసగా అన్ని జిల్లాలను కేటీఆర్ పర్యటిస్తున్నారు. కార్యక ర్తలలో, నేతల్లో జోష్ నింపే ప్రయత్నం చేస్తున్నారు. కేటీఆర్ కరీంనగర్ రాకతో పార్టీ కార్య కర్తలు పెద్దయెత్తున భారీ ర్యాలీని ఏర్పాటు చేశారు. కరీంనగర్‌లోని రాంనగర్ చౌరస్తా నుంచి ర్యాలీ ప్రారంభమై, తెలంగాణచౌక్, కమాన్‌మీదుగా సభాప్రాంగణం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కేటీఆర్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు... రాబోయే రోజుల్లో మళ్ళీ అధికారం బిఆర్ఎస్ పార్టీదే అని ధీమా వ్యక్తంచేశారు. నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి సమిష్టిగా పనిచేయాలన్నారు. గతంలో అసెంబ్లీ స్థానాలు పెంచాలంటే దక్షిణాది ఎందుకు పెంచలేదు అని ప్రశ్నించారు.. బీజేపీ బలంగా ఉన్న చోట్ల అసెంబ్లీ స్థానాలు పెంచుతుందన్నారు.

2లో..




# జీడీపీకి.. డీలిమిటేషన్‌కు ఏం సంబంధం

- 6 గ్యారంటీలపై ప్రజలను మోసం చేశారు
- రుణమాఫీ పూర్తయ్యిందని ప్రకటించం సిగ్గు చేటు
- బీఆర్ఎస్ దొంగ నోట్లను ముద్రించింది
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కాంగ్రెస్, బీఆర్ఎస్, డీఎంకే, ఆప్, సీపీఎం పార్టీలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. లిక్కర్ దొంగలంతా ఒకే చోట సమావేశమై డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. "స్టాలిన్ ప్రభుత్వం రూ.వెయ్యి కోట్ల లిక్కర్ స్కాం చేసింది. కేరళలోనూ లిక్కర్ స్కాం బయటపడింది. ఆప్, బీఆర్ఎస్ నేతలు ఆల్రెడీ లిక్కర్ స్కాం చేసి జైలుకు పోయింది. వీళ్లంతా కలిసి డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతూ మోదీ ప్రభుత్వంపై విషం కక్కడమే పనిగా పెట్టుకున్నారు"అని దుయ్యబట్టారు. వాళ్లంతా దేశ జీడీపీకి, పార్లమెంట్ లో ప్రాతినిధ్యానికి లింకు పెట్టడంపై మండిపడ్డారు. "నిన్న చెన్నైయ్ లో స్టాలిన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో లిక్కర్ దొంగల ముఠా ఒకే చోట సమావేశమై విచిత్రమైన తీర్మానం చేశారు.



2లో..

# ఇందిరా మహిళాశక్తి పథకంతో మహిళలకు ఆర్థిక ప్రగతి

- స్వయం సహాయక గ్రూప్ సభ్యులకు వడ్డీలేని రుణాలు
- మహిళామణులు ఆర్థికంగా ఎదిగేందుకు మార్గం సుగమం
- రూ. 105 కోట్ల రుణాలు మంజూరు
- బ్యాంకు లింకేజీ ద్వారా 533 కోట్లు రుణాలు మంజూరు చేసి 100% లక్ష్యం సాధన
- శ్రీనిధి కింద 59 కోట్ల రుణాలు మంజూరు చేసి 100% లక్ష్యం పూర్తి
- జిల్లాలో పలు యూనిట్ల స్థాపన తో వారి జీవితాల్లో వెలుగులు

**సిరిసిల్ల బ్యూరో , మార్చి 23, ప్రభాత వార్త:**

మహిళలు ఆర్థికంగా బలపడేందుకు... స్వయం సమృద్ధి సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన ఇందిరా మహిళా శక్తి పథకానికి శ్రీకారం చుట్టింది. మహిళా సంఘాలలోని సభ్యులకు రుణాలు అందిస్తూ నిలదొక్కుకునేందుకు మార్గం సుగమం చేసింది. పలువురు మహిళలు జిల్లాలో వివిధ యూనిట్లు స్థాపించి విజయవంతంగా ముందుకు వెళ్తున్నారు.

**రుణాలు అందించి.. చేయూత ఇచ్చి..**

రాష్ట్రంలోని కోటి మంది మహిళా మణులను కోటీశ్వరులగా తీర్చిదిద్దాలనే మహోన్నత లక్ష్యంతో ఇందిరా మహిళాశక్తి పథకాన్ని ప్రజా ప్రభుత్వం రూపొందించి, దాదాపు లక్ష కోట్ల రుణాలు అందేలా చర్యలు తీసుకుంటుంది. మహిళా సంఘాలతో పట్టణాలలో, జిల్లాలో ప్రజా సంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో లాంచనంగా మూడు ఇందిరా మహిళాశక్తి క్యాంటీన్లు ప్రారంభించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం, ఇల్లంతకుంట, ప్రభుత్వ మెడికల్ కళాశాలలో రూ. 3 లక్షల బ్యాంక్ రుణం అందజేసి, ఆయా చోట్ల ఏర్పాటు చేసిన క్యాంటీన్లను ప్రభుత్వ విప్, వేములవాడ ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్, మానకొండూర్, చొప్పదండి ఎంఎల్ఏలు కవ్వంపల్లి సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో..

# మత సమరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





పవిత్ర రంజాన్ ఉపవాస దీక్ష సందర్భంగా ముస్లిం సోదరుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతీక అని అన్నారు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారుజగిత్యాల పట్టణంలో ఖిలగడ్డ కమ్యూనిటీ హాల్ లో ఆదివారం మరియు రాయల్ ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆద్వర్యం లో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఖర్జూరం, ఫలహారాలు తినిపించి దీక్షను విరమింప చేసి, ఇఫ్తార్ విందు లో పాల్గొన్నారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం కుల మత తేడా లేకుండా అన్ని వర్గాల అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు వారి మతాన్ని ప్రేమిస్తూనే ఇతర మతాలను ఆచారాలను గౌరవించాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మైనార్టీ ముస్లిం సోదరుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు. జగిత్యాల నియోజకవర్గం లో మజీద్ లకు, ఆలయాలకు అభివృద్ధికి నిధులు మంజూరు చేయటం జరిగింది అని గుర్తు చేశారు. జగిత్యాల పట్టణ అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తా అన్నారు ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో డి ఎండబ్ల్యూ చత్రు, ఎమ్మార్వో రామ్మోహన్, డి.ఎస్.పిరఘు చందర్, నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, గిరి నాగభూషణం, టివి సూర్యం, అడువల లక్ష్మన్, గోలి శ్రీనివాస్, మన్సూర్ , మూజీబ్, ఖజిం అలీ, మసూద్దిన్ అఫ్సర్, మంజూర్ భాయ్, సలావుద్దీన్ మున్న, షాకీర్, బాసిత్ ఖాన్, అధిల్, తాజొద్దీన్, ఫిరోజ్, ఇమ్రాన్, మహ్మద్ ఆలీ, జావేద్, సూఫీ, అహమ్మద్, ఆరిప్, ధుమల రాజ్ కుమార్, రాజియుద్దీన్, జిలానీ, సయ్యద్ గౌస్, వీరబత్తినీ శ్రీనివాస్, రహమాన్, సబిర్, జమీల్, ముఖీమ్, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాచీన సాంస్కృతిక కళలను కాపాడుతున్న కళాకారుల కృషి అభినందనీయం

## కళాకారుల గురువులకు సన్మానం

జూలపల్లి, ప్రభాతవార్త:

చిరుతల రామాయణాన్ని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు శిక్షణనిస్తూ ప్రాచీన సాంస్కృతిక కళలను కాపాడుతున్న శిక్షకులు మానుపాటి శ్రీనివాస్, సాగర్, భాను లను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి, నాయకులు అమరగాని ప్రదీప్ కుమార్ లు జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీరాముని జీవితం అందరికీ ఆదర్శమని, రామాయణం ప్రజలందరికీ అనుసరణీయమని, ఇలాంటి స్ఫూర్తిదాయక గాథలను నేటి తరానికి అందించేలా చిరుతల రామాయణ ప్రదర్శనలు ఉపయోగపడతాయని అన్నారు. పాశ్చాత్య మోజులో కొట్టుకుపోతున్న నేటి తరుణంలో కుమ్మరికుంట గ్రామ ప్రజలు, వారికి ప్రదర్శన లో మెళకువలు నేర్పుతున్న శిక్షకులు అభినందనీయులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బీజేపీ నాయకులు పొన్నం



వెంకటేష్, కొల్లూరి స్వామి, స్థానిక గ్రామ పెద్దలు కుంట రాజేశ్వర్ రెడ్డి, శాతల్ల కాంతయ్య, ఈర్ల స్వామి, కామరాజు, కోటేష్, బండారి లక్ష్మణ్, తుమ్మ మధు, మహిళలు బోనాలతో

## వ్యాన్ ను ఢీకొన్న లారీ

మేడిపల్లి, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జాతీయ రహదారి పై లారీ డ్రైవర్ అజాగ్రత్త తో లారీని నడుపుతూ వాసుదేవ రైస్ మిల్ ప్రాంతంలో ఎదురుగా వస్తున్న వ్యాన్ ను ఢీకొన్న ఘటన ఆదివారం రోజు తెల్లవారు జామున జరిగింది. వివరాల ప్రకారం కోరుట్ల నుండి జగిత్యాల జిల్లా కేంద్రానికి కర్బుజా లోడ్ తో వెళుతున్న వాహనాన్ని వరంగల్ నుండి మిర్చి లోడ్ తో వస్తున్న లారీ డ్రైవర్ ఎదురుగా ఢీకొన్నాడు. ఈ ఘటనలో ఇద్దరికీ గాయాలు కాగా, సంఘటన స్థలానికి మేడిపల్లి ఎస్సై శ్యామ్ రాజ్ సిబ్బందితో చేరుకొని గాయాలపాయలైన వారిని ఆసుపత్రికి తరలించారు. బోల్తా పడిన లారీ నీ క్రేన్ సహాయంతో రోడ్డు పై నుండి తొలగించి రోడ్డు పై వెళ్ళే ప్రయాణికులకు, వాహనాలకు ఇబ్బంది కలుగకుండా కృషి చేశారు

## త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలి

నర్సింహులపేట, ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామాలు శివారు తండాలో వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎలాంటి తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో కిన్నెర యాకయ్య పంచాయతీ కార్యదర్శులు సూచించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ముందస్తుగా త్రాగునీటి సమస్యపై గ్రామ గ్రామాన సిబ్బంది పర్యటించి త్రాగునీటి సమస్య తలెత్తకముందే ప్రత్యమ్మయ ఏర్పాట్ల కోసం సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు.

## మొబైల్ ఫోన్ ను బాధితునికి అప్పగించిన ఎస్ఐ రమేశ్

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో తమ మొబైల్ ఫోన్ ను పోగొట్టుకున్నట్లు వెలిసిన శ్రీనివాస్ పోత్కపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఎస్సై దీకొండ రమేష్ మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న శ్రీనివాస్ యొక్క ఆధార్ కార్డు ను, సంబంధిత మొబైల్ ఫోన్ల ఐ ఎం ఈ ఐ నెంబర్లను సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా డబ్ల్యూ డబ్ల్యూ సార్ డబ్ల్యు సైరు గోవి ఇన్ వెబ్సైటులో కి లాగిన్ అయి అప్లోడ్ చేయాగ సి ఈ ఐ ఆర్ వారు మొబైల్ ఫోన్లను బ్లాక్ చేసి ట్రెస్డ్ డీటైల్స్ లోకి వెళ్లి వారి మొబైల్స్ లలో సిమ్ కార్డు వేసిన ఆతని వివరాలు తెలుసుకొని ఆతని నుండి మొబైల్ ను పోత్కపల్లి ఎస్ ఐ రమేశ్ రికవరీ చేశారు18 వేల రూపాయల విలువగల సెల్ ఫోన్ ను ఆదివారం ఎస్సై పోలీస్ స్టేషన్లో బాధితుడు వెలిసేజు శ్రీనివాస్ కు అందజేశారు ఈ సందర్భంగా పోత్కపల్లి ఎస్ ఐ దీకొండ రమేశ్ మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా తమ సెల్ఫోన్ పోగొట్టుకున్నట్లయితే వారు వెంటనే సి ఈ ఐ ఆర్ ఫోర్టోలు ద్వారా అట్టినెంబర్ ను పైన తెలిపిన వెబ్ సైట్ లోకి వెళ్లి అందులో పూర్తి వివరాలు పొందపర్చాలని, అలా చేసినట్లయితే త్వరగా వారి మొబైల్స్ లను పట్టుకోవడం జరుగుతుందని, కావున ప్రజలు సిఈఐఆర్ అప్లికేషన్ ను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

# నేరాలు-దారుణాలు

## గోదావరిలోయువకుడు గల్లంతు

జాలరులు, సహాయం తో పాతాళ గరిగి తో వెతికితీత

వెల్గటూర్ మార్చి 23:(ప్రభాత వార్త):



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల గ్రామంలోని గోదావరి నదిలో యువకుడు గల్లంతయ్యాడు. ఎస్ ఐ ఉమాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం కరీంనగర్ కు చెందిన శ్రీ మంతుల విగ్నేస్ (32) అనే యువకుడు గోదావరి నదిలో స్నానానికి వెళ్లి ఈత కొడుతూ ప్రమాద వశాత్తు గోదావరి లో మునిగి మృతి చెందగా జాలరుల సహాయంతో పాతాళ గరిగితో మృతదేహాన్ని వెలికి తీశారు. మృతుని భార్య శ్రీ లత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

## బుల్లెట్ బైక్ ఢీకొని మహిళా కానిస్టేబుల్‌కు గాయాలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

భారత రాష్ట్ర సమితి కరీంనగర్ ఉమ్మడి జిల్లా ముఖ్య కార్తల సమావేశం, ఆదివారం కరీంనగర్ లోని బైపాస్ బొమ్మకల్ వీ కన్వెన్షన్ హాల్లో నిర్వహించారు. సభ కార్యక్రమానికి ముందే అపశృతి చోటుచేసుకుంది. సభ ప్రారంభానికి ముందు బిఆర్ఎస్ నేతలు నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానికుల సమాచారం. మేరకు..ఆ ర్యాలీలో కరీంనగర్ లోని స్థానిక కోతి రాంపూర్ కు చెందిన ఓ కార్యకర్త బుల్లెట్ బైక్ అదుపు తప్పింది. బుల్లెట్ బైక్ ఒక్కసారిగా రేస్ చేయడంతో కంట్రోల్ కాక జనం పైకి దూసుకెల్లింది. ఈ ఘటనలో అక్కడే విధులు నిర్వహిస్తున్న పద్మజా అనే కానిస్టేబుల్ పైకి బైక్ వెళ్లడంతో కానిస్టేబుల్ గాయపడటంతో పాటు ఆమె కాలు విరిగింది. దీంతో అక్కడే ఉన్న పోలీస్ సిబ్బంది, ఆ వ్యక్తిని పట్టుకొని బుల్లెట్ ను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ప్రమాదంలో గాయపడ్డ కానిస్టేబుల్ పద్మజ ను నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## 120 క్వింటాళ్ల రేషన్ పట్టివేత

### - ఇద్దరిపై కేసు నమోదు

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామ పాఠశాల వద్ద టిఎస్ 02 యుడి 1582 నంబర్ గల డిసిఎం వ్యాన్ కరీంనగర్ వెళ్తుండగా ఆదివారం తెల్లవాజామున పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా అట్టి వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా 250 ప్లాస్టిక్ సంచులు దొరికాయి. వాటి విలువ 120 క్వింటాళ్ల ఉన్నట్లు అంచనా, కాగా ఇట్టి బియ్యాన్ని హుజురాబాద్ మండలం శాలపల్లి గ్రామానికి చెందిన డ్రైవర్ గద్దల రవి వర్మ, జమ్మికుంట పట్టణానికి చెందిన తాడెం రమేష్ లతో పాటు వ్యాన్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి పై ఇద్దరి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

## సనుగుల గ్రామంలో గొడ్డలితో దాడి

చందుర్తి మార్చి 23 ప్రభాతవార్త:



చందుర్తి మండలం సనుగుల గ్రామానికి చెందిన ఎగోలపు ప్రభాకర్ గౌడ్ అనే వ్యక్తి ఇదే గ్రామానికి చెందిన నేరళ్ల రాజు గౌడ్ అనే వ్యక్తి పై ఆదివారం గొడ్డలితో దాడి చేశాడు, గ్రామంలో గౌడ సంఘ సభ్యులందరూ సమావేశమై ఇంటికి వెళ్లే క్రమంలో ప్రభాకర్ మద్యం మత్తులో రాజు పై గొడ్డలితో దాడి చేయగా రాజు చేతి విరిగింది, గాయపడిన రాజును వేములవాడ పట్టణంలో ఓ ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించి చికిత్స చేస్తున్నారు, ఈ సంఘటనపై చందుర్తి ఎస్ఐ అంజయ్య దర్యాప్తు చేస్తున్నారు.

# వృద్ధుల సంక్షేమ కమిషన్ ఏర్పాటు చేయాలి

### సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:

వృద్ధులుల, సంరక్షణ, సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం వృద్ధుల సంక్షేమ కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. ఆదివారం తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వ్ నిరాదరణకు గురవుతున్న వృద్ధుల హక్కుల పరిరక్షణ, పునరావాసం, భద్రతకు , సమాజ హితానికి వారి నైపుణ్యాలను ఉపయోగించుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కమిషన్ ఏర్పాటు చేస్తేనే న్యాయం జరుగుతుందన్నారు. 2019లో కేంద్ర ప్రభుత్వం వృద్ధుల సంరక్షణ చట్టంలో చేసిన సవరణలను పార్లమెంట్ లో ఆమోదించ డానికి రాష్ట్రంలోని పార్లమెంట్ సభ్యులు రాజకీయాల కతీతంగా కృషి చేయాలని కోరారు. వృద్ధుల సంక్షేమ కమిషన్ ఏర్పాటు చేయనున్నట్లు కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ శుక్రవారం ప్రకటించిన విషయాన్ని వివరిస్తూ తమ అసోసియేషన్ తరపున హర్షం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, ఎం.డి. యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు, జగిత్యాల డివిజన్ అధ్యక్షుడు బి. రాజేశ్వర్, కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, మెట్ పల్లి అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి, కార్యదర్శి సౌడాల కమలాకర్, కోశాధికారి వెలముల ప్రభాకర్ రావు, మల్యాల అధ్యక్షుడు ముదాం దేవరెడ్డి, గొల్లపల్లి అధ్యక్షుడు వీరారెడ్డి, ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, కార్యదర్శి సౌదరి దుబ్బేశం, సారంగాపూర్ అధ్యక్షుడు కాలగిరి గంగ రెడ్డి, దేవేందర్ రావు, పుప్పాల నర్సింగ రావు, నారాయణ, నక్క ఇంద్రయ్య, డిండిగాల విఠల్, సత్యనారాయణ, వేముల దేవరాజం, కస్తూరి సుదాకర్, కరుణ, విజయలక్ష్మి శ్రీ మంజరి, జలజ, రాధ, జిల్లా, డివిజన్, మండల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జగిత్యాల వార్త

## ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామకం

రాయికల్ ప్రభాతవార్త:



రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ రైతు ఐక్య వేదిక ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్నారని పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామకమని రాయికల్ మండల రైతు ఐక్యవేదిక నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి మండిపడ్డారు. అక్రమ అరెస్టులతో అన్నదాతలను ఆపలేరని మార్చ్ 24 రోజున చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని పేర్కొన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలు రుణమాఫీ, పసుపు కు మద్దతు ధర, రైతు భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు. శనివారం రాత్రి 12 గంటలకు నిద్ర ఉన్న వారి ఇళ్లలోకి వెళ్లి ముందస్తు అరెస్టులు చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో సమాజంలోని ప్రతి వ్యక్తికి నిరసన తెలిపే హక్కును కల్పిస్తే.. ఆ స్వేచ్ఛా హక్కును కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తున్నదని విమర్శించారు.

## జగిత్యాల వాసికి రాష్ట్ర మహిళా శక్తి పురస్కారం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాలకు చెందిన ప్రముఖ రచయిత , ప్రభుత్వ ఉపాధ్యాయురాలు డాక్టర్ అడు వాల సుజాత సాహిత్య రంగంలో చేస్తున్న కృషికి గాను ఆదివారం రాష్ట్ర స్థాయి మహిళా శక్తి పురస్కారం అందుకున్నారు . మహబూబ్ నగర్ లో కార్యక్రమం జరిగింది. ఇందులో ముఖ్య అతిథిగా ఆచార్య మసన చెన్నప్పా ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు శాఖ పూర్వ అధ్యక్షుడు, విశిష్ట అతిథిగా తెలంగాణ సాహిత్య అకాడమి కార్యదర్శి డాక్టర్ నమోజు బాలా చారి , సభధ్యక్షులు ప్రముఖ కవయిత్రి రచయిత్రి అవధాని చుక్కాయపల్లి శ్రీదేవి , సంస్థ అధ్యక్షు లు రావూరి వనజ , ఇంకా ప్రముఖులు రచయిత లు కవయిత్రులు పాల్గొన్నారు. డా అడు వాల సుజాత సాహితీ సేవలను సామాజిక సేవకురాలు గా ఆమె ను కొనియాడారు. ఈ పురస్కారం పట్ల జగిత్యాల బల్దియా మాజీ ఛైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, కళాశ్రీ అధినేత గుండేటి రాజు, కవయిత్రులు మద్దెల సరోజన, అయిత అనిత, చిందం సునీత, కటుకం కవిత, లక్కారాజు శ్రీలక్ష్మి ఓదెల గంగాధర్, డాక్టర్ శ్యామ్ సుందర్ తదితరులు హర్షం వెలిబుచ్చారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కలిసిన టౌన్ కెమిస్ట్ డ్రగిస్ట్ సభ్యులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్ లో ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కలిసిన జగిత్యాల టౌన్ కెమిస్ట్ మరియు డ్రగిస్ట్ రిటైల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు. జగిత్యాల జిల్లా కేంద్రంలో కెమిస్ట్ డ్రగిస్ట్ రిటైల్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం నిధుల మంజూరుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు హరి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి వేణు మాధవరావు, కోశాధికారి రాజేందర్ , మహేందర్, ప్రభాకర్, హనుమాన్లు, మైపాల్, తదితరులు ఉన్నారు.

## నష్టపోయిన పంటలను పరిశీలించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం పలు రూరల్ గ్రామాలు లక్ష్మీపూర్ గుట్రాజ్ పల్లె అనంతారం హైదర్ పల్లె కండ్ల పల్లి గుల్లపేట గ్రామాలలో అకాల వర్షాలతో కుప్పకూలిన మక్క పెరండ్లను పరిశీలించారు రైతులను జరిగిన పంట నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు రూరల్ ఎమ్మార్వో తో ఫోన్ లో మాట్లాడి జగిత్యాల రూరల్ మండలంలో అకాల వర్షంతో నష్టపోయిన పంటలను పరిశీలించి జరిగిన నష్టాన్ని అంచనా వేయాలని సూచించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని తెలిపిన పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వెంట రైతులు గ్రామ ప్రజలు నాయకులు తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో జగిత్యాల విద్యార్థినికి సిల్వర్ మెడల్

జగిత్యాల రూరల్ ప్రభాత వార్త:



జగిత్యాల మండలం రూరల్ తిమ్మాపూర్ లో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థిని మామిడాల సాత్వి కాంజలికి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో రజత పతకం పొందిందని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎలేటి ముత్తయ్య రెడ్డి తెలిపారు అండర్ ట్వంటీ మహిళల నాలుగువందల మీటర్ల పరుగు పందెంలో రజత పతకం వంద మీటర్ల పరుగు పందెంలో కాంస్య పతకం సాధించారు ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు.

## భగత్ సింగ్ 94వ వర్ధంతి

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని విక్లీబజార్ లో గల భగత్ సింగ్ యువసేన ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహానికి 94వ వర్ధంతి సందర్భంగా పూలమాలవేసి ఆదివారం భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా భారత ఉపఖండాన్ని భారత స్వాతంత్రం కోసం భగత్ సింగ్ చేసిన ప్రాణత్యాగం నేటితరం యువతకు అర్థం కావాలని , భగత్ సింగ్ యువసేన సభ్యులు సేవాసమితి అధ్యక్షులు కాసారపు అరవింద్ మాట్లాడారు ఉపాధ్యక్షులు ఎర్ర అఖిలేష్ మాట్లాడుతూ ఈ సందర్భంగా 'భగత్ సింగ్ అమర్ రహే' అంటూ నినాదాలు ఇచ్చారు. భారత స్వాతంత్రం కోసం భగత్ సింగ్ తో పాటు సుఖదేవ్, రాజా గురు ముగ్గురూ నవ్వుతూ ఉరికంబానెక్కిన గొప్ప స్వాతంత్ర సమరయోధులు అన్నారు. వారి మరణం భారత దేశ ప్రజల్లో ఎంతో స్వాతంత్ర స్ఫూర్తి, చైతన్యం నింపిందన్నారు. నేటి యువత వారి త్యాగాలను తెలుసుకొని సామాజిక బాధ్యతతో, దేశభక్తితో మెలగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకోసం మేధావులు భగత్ సింగ్ చేసిన త్యాగాలను సమాజంలో చాటి చెప్పాలన్నారు. డైరెక్టర్లు పుణుగోటి భానుతేజ, భోగ సాకేత్, బోరుగల్ల వినయ్, అనుమల్ల మారుతి, మచ్చ శ్రావణ్ మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభం

బీర్ పూర్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలో జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఆదేశాల మేరకు గౌరవ కేడీసీసీ జిల్లా డైరెక్టర్ ముప్పాల రాంచందర్ రావు సహకారంతో ఆదివారం రోజు ఎం జి ఎం ఈ ఆర్ జి ఎస్ నిధులు 5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి పనులు ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ , ముప్పాళ ర్నాచందర్ రావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గంగాధర్ చిర్ననేని శ్రీనివాస్. మాజీ ఉప సర్పంచ్ హరీష్ , రవి, రమేష్, రమేష్, నరేష్, మూతినేని మల్లేష్, రమేష్, చల్ల లక్ష్మిణ్, రాజన్న, సుంచుకలా రాజన్న, ప్రభాకర్. ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

## క్రైస్తవ పుస్తకాలు తగలపెట్టడం సరికాదు

దంతాలపల్లి మార్చి 21( ప్రభాత వార్త )

మండలం లోని బీరిశెట్టిగూడెం గ్రామం లో గురువారం, ఏసుక్రీస్తు కరపత్రాలను పుస్తకాలను గుంజుకొని పెట్రోల్ పోసి తగలబెట్టిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని క్రైస్తవ సంఘం జిల్లా ఉ పాధ్యక్షులు జటంగి డేవిడ్, నర్సింలపేట మండల అధ్యక్షులు వీరన్న, సూరబోయిన దావీద్ లు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ , దంతాలపల్లి మరిపెడ బంగ్లాకు చెందిన విశ్వాసులు, సేవకులు బీరిశెట్టిగూడెం గ్రామం లో ఏసుక్రీస్తు సువార్త ప్రకటిస్తుండగా వారిని అడ్డుకున్న కొంతమంది వ్యక్తులు యేసుక్రీస్తు కరపత్రాలను పుస్తకాలను గుంజుకొని అడ్డగించి వారితో గొడవకు దిగి వారి చేతిలో ఉన్న క్రీస్తు పుస్తకాలను వారి ముందే తగలబెట్టి, సరికాదన్నారు.

# పన్నులు చెల్లించకుంటే చర్యలు తప్పవు

## జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

మెట్ పల్లి, ప్రభాతవార్త:



మెట్‌పల్లి మున్సిపల్ పరిధిలో ప్రజలందరూ సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని, అత్యధిక బకాయి ఉన్న వారు పన్నులు చెల్లించకుంటే చట్టపరమైన చర్యల్లో భాగంగా సీజ్ చేస్తామని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. మెట్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పన్నుల వసూలు, ఎల్‌ఆర్‌ఎస్ పనులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా పట్టణంలో అత్యధికంగా పన్ను బకాయిలు ఉన్న షాపింగ్ మాల్ లను సందర్శించి, రెండు రోజులలో బకాయిలు కట్టకుంటే సీజ్ చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈనెల 31 వరకు ఉన్న గడువులో 100 శాతం ఇంటి పన్ను వసూలు చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నామని, గడువు లోపల అందరూ ఇంటి పన్ను బకాయిలు చెల్లించాలని, లేదంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. పట్టణంలోని వార్డు అధికారులకు లక్ష్యాలను నిర్దేశించి ప్రతి ఒక్క ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుదారుడికి, ఇంటి పన్ను బకాయిదారునికి ఫోన్ చేసి తప్పనిసరిగా మార్చి 31 లోపు ఫీజు చెల్లించేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే అత్యధిక బకాయిలు ఉన్న వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బకాయిలు ఉన్న వారికి నోటీసులు జారీ చేయడం, ఇంకా చెల్లించని వారి ఆస్తులను పురపాలక సంఘ చట్టం - 2019 ప్రకారం సీజ్ చేయడం వంటి చర్యలు తీసుకోవాలని స్పష్టంగా ఆదేశించారు. పట్టణ అభివృద్ధి ప్రజల సహకారంతోనే సాధ్యమని, అందరూ తమ ఆస్తి పన్నులను, ఇతర మున్సిపల్ పన్నులను సకాలంలో చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. 100!! పన్ను వసూలు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ కమిషనర్, బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మోహన్, ఆర్ ఓ అజ్మతుల్లా బేగ్, ఆర్ ఐ అక్షయ్, తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న స్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్

కథలాపూర్ (మార్చి 24 ప్రభాతవార్త):

వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కథలపూర్ మండలం ఊటుపల్లి గ్రామంలోని శ్రీ మల్లన్న స్వామి వారి జాతర మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.. స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు..మల్లన్న స్వామి ఆశీర్వాదలతో ప్రజలంతా



ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు... కాగా అడిగిన వెంటనే మల్లన్న సన్నిధిలో నంది విగ్రహం కొనిచ్చిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు గ్రామస్థులు మల్లన్న భక్తులు ధన్యవాదాలు తెలుపుతున్నారు.. ఆయన వెంట మండల మార్కెట్ కమిటీ చైర్మన్ లు చిలుకల తిరుపతి పూంద్ర నారాయణరెడ్డి .కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాయితి నాగరాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి అజీమ్ ఎన్ఆర్ఐ దేవ్ యాదవ్, పులి హరిప్రసాద్, లింగం గౌడ్ ఇంద్రాల శ్రీధర్ వెలిచాల సత్యనారాయణ లోక నరసారెడ్డి కట్ట శంకర్ తదిరులు పాల్గొన్నారు.

# మాజీ సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఎన్ఎస్‌యుఐ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడు దాసరి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఆదివారం మాజీ సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను హనం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మాజీ కార్పొరేటర్ మహంకాళి స్వామి, కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్ మాట్లాడుతూ రామగుండం నియోజక వర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్‌పై ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునేది లేదని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో ఈ ప్రాంతాన్ని దోచుకుతిన్నారే గాని అభివృద్ధి చేసింది ఏం లేదన్నారు. సుమారు 500 కోట్ల నిధులతో ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్‌పై మాజీ సిఎం కెసిఆర్ ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకోమన్నారు. గోదావరి గోస పేరుతో పాదయాత్ర చేస్తే ప్రజలు సహించరన్నారు. కాసుల కోసం కక్కుర్తి పడిన బిఆర్ఎస్ కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించి కోట్లాది రూపాయలు దండుకున్నారని అన్నారు. ఈ ప్రాంత ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి బుద్ది చెప్పినప్పటికీ నాయకులకు సిగ్గు లేదన్నారు. 119 నియోజకవర్గాలలో రామగుండం నియోజక వర్గాన్ని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్‌పై అవాక్కులు చివాక్కులు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తిప్పారపు శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు కొలిపాక సుజాత,



పెద్దెల్లి తేజశ్వి ప్రకాష్, నాయకులు మాలెం మధు, అనుము సత్యనారాయణ, గుండేటి రాజేష్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

# ఇద్దరు ఫొటో గ్రాఫర్లకు ఆర్థిక సహాయం

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని పట్టణ ఫోటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు అనారోగ్యంతో బాధపడుతున్న చిలుముల వేణు, ప్రమాదానికి గురైన మంద రవికుమార్‌లకు తెలంగాణ రాష్ట్ర ఫోటో, వీడియో గ్రాఫర్ల సంక్షేమ సంఘం సహకారంతో పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గోదావరిఖని ఫోటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ సమక్షంలో ఆదివారం ఫొటో భవన్‌లో 5వేల రూపాయల చొప్పున చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్, కుటుంబ భరోసా ఇన్‌చార్జ్ గుబ్బాల సుబ్రహ్మణ్యం, గోదావరిఖని అసోసియేషన్ అధ్యక్షులు రెడ్డి భాస్కర్, ప్రధాన కార్యదర్శి శనిగరపు మల్లేష్, కోశాధికారి బండారి ప్రసాద్, రెడ్డి శ్యాం ప్రసాద్, గజ్జల కృష్ణ, కొత్తూరు సదయ్య గౌడ్, చుక్క సాయి ప్రదీప్, కప్పల మహేష్, మోర విక్రం తదితరులు పాల్గొన్నారు.



# రామగుండం ఎమ్మెల్యేకు ఘన సన్మానం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌ను సింగరేణి మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సొప్పదండి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు పూలబొకే అందజేసి, శాలువా కప్పి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర శాసనసభలో వర్గీకరణ ఆర్డినెన్స్ తీసుకురావడంలో కీలక భూమిక పాత్ర పోషించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. దశాబ్దాల న్యాయమైన ఆకాంక్ష ఎస్సీ వర్గీకరణ చేసిన కాంగ్రెస్ పార్టీని సింగరేణి లో ఉన్న మాదిగ, మాదిగ ఉపకులాల ఎన్నటికీ మరిచిపోరని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి మాదిగ అధికారులు బొంకురి మోహన్, గడ్డం శ్రావణ్ కుమార్, రామగిరి రమేష్, గుండేటి లక్ష్మీ మ్రరాజం, దండే రాములు, వడకాపురం చంద్రమోళి, కిష్టయ్య, బొచ్చు శంకర్ తదితరులున్నారు.



# మెట్‌పల్లి వార్త



## ఆత్మకూర్ మాల సంఘం అధ్యక్షుడిగా ప్రభాకర్

మెట్‌పల్లి, ప్రభాతవార్త:



మండలంలోని ఆత్మకూర్ గ్రామ మాల సంఘం అధ్యక్షుడిగా నేరేళ్ల ప్రభాకర్ తో పాటు నూతన కార్యవర్గాన్ని ఆదివారం సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా మైస రమేష్, సహాయ కార్యదర్శిగా అంబటి రాజార్నా లను ఎన్నుకోవడం జరిగిందని సభ్యులు తెలిపారు. సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని, తమ ఎన్నికకు సహకరించిన కుల సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గాన్ని పలువురు సత్కరించి, అభినందించారు.

## ఘనంగా భగత్ సింగ్ రాజగురు సుగుదేవుల వర్ధంతి

కథలాపూర్( మార్చి ప్రభాతవార్త) :



కథలాపూర్ మండలంలోని సిరికొండ గ్రామంలో ఆదివారం రోజున యువజన సంఘాల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధులు భగత్ సింగ్, రాజగురు, సుఖ్ దేవ్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా యువజన సంఘాల నాయకులు గాంధారి శ్రీనివాస్ మాట్లాడుతూ... ఆంగ్లేయుల దాస్య శృంఖలాల భారతదేశ విముక్తి కోసం చిన్న వయసులోనే తమ ప్రాణాలను తృణప్రాయంగా విడిచిన సమరయోధులని, ఈ దేశం ఎప్పటికి వారిని మరవదన్నారు. ఇంక్విలాబ్ జిందాబాద్ అంటూ దేశం కోసం చేసిన త్యాగాన్ని కొనియాడారు. ఈ ముగ్గురు మహనీయులు మనదేశానికి చెందిన వారు కావడం ప్రతి భారతీయునికి గర్వకారణమన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని యువత వారి ఆశయాలను కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో కాసోజి ప్రశాంత్, గాంధారి శ్రీనివాస్, మల్యాల మారుతి, కాసోజి ప్రతాప్, అల్గోటు ప్రమోద్, శ్రీకర్, శ్రీశాంత్, రాహుల్, వెంకటేష్, భరత్ రామ్, రోనీత్ తదితరులు పాల్గొన్నారు.

## దూళికట్టలో ఘనంగా పోచమ్మ బోనాలు

ప్రభాతవార్త ఎలిగేడు:



ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామంలో ప్రతి సంవత్సరం ఉగాదికి ముందు నిర్వహించే పోచమ్మ బోనాలను ఆదివారం ఎస్సీ కులస్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు 300 మంది మహిళలు నెత్తిమీద బోనాలు ఎత్తుకొని డప్పు చప్పులతో పంబాల పూజారుల మంత్రోచ్ఛరణల మధ్య ఊరేగింపుగా పోచమ్మ దేవాలయానికి వెళ్లి నైవేద్యం సమర్పించి మా పిల్లాపాపలను పాడిపంటలను చల్లగా చూడాలి తల్లి అని మొక్కల్ని చెల్లించుకున్నారు ఈ కార్యక్రమంలో మహిళలు ఎస్సీ కులస్తులు పాల్గొన్నారు

# అకాల వర్షం, వడగండ్ల వానతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

ముస్తాబాద్ మార్చ్ 23

సిరిసిల్ల జిల్లా ముస్తాబాధ్ మండలం బధనల్, వెంకట్రావుపల్లె గ్రామాల్లో శనివారం సాయంత్రం వడగళ్ల వాన కురిసి దెబ్బతిన్న పంట పొలాలను బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో పరిశీలించారు. బాదిత రైతులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.....సుమారు 500 ఎకరాల్లో వరి పంట దెబ్బతిందని వెంటనే రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పంట నష్టం అంచనా వేశారు కాని, నష్టపరిహారం ఇవ్వలేదని ఆరోపించారు. గత రాష్ట్ర ప్రభుత్వంలాగే ఈ ప్రభుత్వం కూడా ఫసల్ భీమా యోజన ఎందుకు అమలు చేయలేదని గోపి ప్రశ్నించారు . ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు రాజిరెడ్డి ముస్తాబాద్ బిజెపి మండల అధ్యక్షుడు అంజా గౌడ్, అసెంబ్లీ



కన్వీనర్ మల్లారెడ్డి, ముస్తాబాద్ బిజెపి ప్రధాన కార్యదర్శి, క్రాంతి కుమార్, సీనియర్ నాయకులు సంతోష్ రెడ్డి, మీసా సంజీవ్, రమేష్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, కోలా కృష్ణ, శంకర్ రెడ్డి, బిజెపి నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# 26న ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంపు కార్యాలయం ముట్టడి విజయవంతం చేయాలి

## సిపిఐ పట్టణ కార్యదర్శి పంతం రవి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

ఈ నెల 26న సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంపు కార్యాలయం ముట్టడిని పవర్లూమ్ కార్మికులు వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పట్టణ సిపిఐ కార్యదర్శి పంతం రవి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని సుభాష్ నగర్ పార్టీ కార్యాలయం నిర్వహించిన సమావేశంలో పంతం రవి మాట్లాడుతూ సిరిసిల్ల పవర్ లూమ్ సమస్యల పరిష్కారం కొరకు అసెంబ్లీలో మాట్లాడ నీ కేటీఆర్ తీరును నిరసిస్తూ క్యాంపు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ గారు సిరిసిల్ల ప్రాంతము తనకు రాజకీయ బిక్ష పెట్టిందని ఈ ప్రాంత వాసులకు ఎవరికి ఏ ఆపద వచ్చినా తానే ముందుంటానని వారానికి నాలుగు రోజులు స్థానికంగానే సిరిసిల్లలోనే ఉంటానని ఈ ప్రాంత వాసులకు అనేక వాగ్దానాలు చేసి గెలిచి ఎమ్మెల్యేగా అయిన తర్వాత ఈ ప్రాంతాన్ని పట్టించుకోవడంలేదని అన్నారు. ప్రధానంగా వస్త్ర పరిశ్రమలో తాను చేసిన తప్పుడు విధానాల ఫలితంగా అనేక సంక్షోభాలు వచ్చాయన్నారు.ఈ ప్రాంతవాసులు అనేక ఆందోళనలు పోరాటాలు చేసిన వాటికి కనీస నైతిక



మద్దతు కూడా తెలపకపోవడం చాలా దుర్మార్గమని అన్నారు. కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్లలోని ప్రధానమైన రంగం వస్త్ర పరిశ్రమలో అనేక రంగాల సమస్యలు ఉన్న వాటిని కనీసం అసెంబ్లీలో ప్రస్తావించకుండా ఆ సమస్యల పరిష్కారం కొరకు ప్రయత్నం చేయలేదన్నారు. రాష్ట్ర రాజకీయాల వైపు తాను అధికారం కొరకు ఓటు బ్యాంకు రాజకీయాలు చేయడం చాలా సిగ్గు చేటున్నారు. అన్నారు . ప్రాంత సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలని ఈనెల 26న కేటీఆర్ క్యాంపు కార్యాలయం ప్రజలు కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అజ్జ, వేణు ,రాజు, తదితరులు పాల్గొన్నారు

# కేకే సహకారంతో మరిన్ని అభివృద్ధి పనులు

గంభీరావుపేట, ప్రభాతవార్త

నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి సహకారంతో గంభీరావుపేట మండలంలోని అన్ని గ్రామాలకు మరిన్ని నిధుల మంజూరుకి కృషిచేసి, అభివృద్ధి పర్చనున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు. ఆదివారం గంభీరావుపేట మండలం శ్రీ గాధ, రాజుపేట గ్రామాలలో రూ. 35 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులు మరియు సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలానికి కేకే మహేందర్ రెడ్డి సహకారంతో కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. రానున్న నాలుగేళ్లలో మండలంలోని అన్ని గ్రామాలకు నిధులు మంజూరు చేయించి అభివృద్ధి పర్చనున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు వాటిని నెరవేర్చే ప్రయత్నం చేస్తుందన్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు కొన్ని ఆటంకాలు కలుగుతున్నాయన్నారు, అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



సంక్షేమ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ఆర్థిక పరిస్థితులను బట్టి అమలు చేస్తున్నారన్నారు. బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగంలో 29!! రిజర్వేషన్ల నుంచి 42 శాతానికి పెంచుతూ అసెంబ్లీలో బీసీ బిల్లు పెట్టి ఆమోదింప చేయడం హర్ష నియమన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ ఉద్యమం జరుగుతున్న క్రమంలో వర్గీకరణ బిల్లును కూడా శాసనసభలో ఆమోదించడం కాంగ్రెస్ ప్రభుత్వ చిత్త శుద్ధి కీ నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అల్లే రాజం, దిడ్డి నవీన్, దిడ్డి హరీష్, అల్లే లక్ష్మణ్ ,బండి సత్యం , అల్లే రమేష్, కత్తుల బాబు, అల్లే రాజయ్య, ముద్దసాని లింగం, దిడ్డి బాలరాజు లతోపాటు పలువురు నాయకులు

# యువత డ్రగ్స్, గంజాయికి దూరంగా ఉండాలి

## ఎల్లారెడ్డిపేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్

వీర్నపల్లి ప్రభాత వార్త

వీర్నపల్లి మండల కేంద్రంలో షాహిద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా మూడు రోజులు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది యువత గంజాయి డ్రగ్స్, మాదకద్రవ్యాలను విస్మరించాలని టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా విచ్చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గౌడ్ యువతను ఉద్దేశించి మాట్లాడి గెలిచిన జట్లకు బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు మల్లారపు అరుణ్ కుమార్, ప్రశాంత్ లు మాట్లాడుతూ భగత్ సింగ్ రాజ్ గురు సుఖ దేవ్ లు ఈ దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులోనే ఉరికోయలను ముద్దాడిన వీరులని అన్నారు ఈ దేశ యువత , విద్యార్థులు వారి ఆశయాల కోసం పనిచేయాలని అన్నారు మూడు రోజులపాటు మండల వ్యాప్తంగా జరిగినటువంటి టోర్నమెంట్ కు మంచి ఆదరణ లభించిందని ఫైనల్ లో అడవి పదిర జట్టు విజేతగా నిలిచిందని రన్నరఫ్ బంజర బాయ్స్ జట్లు నిలిచాయని అన్నారు అనంతరం గ్రామంలోని అమరవీరుల స్తూపం వరకు 100 బైకులతో నిర్వహించిన ర్యాలీని సిఐ శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు జరిగిందిఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి కోడం రమణ ఐద్వా జిల్లా కార్యదర్శి జవ్వాజి విమల ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గుండెల్లి కళ్యాణ్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గాంతుల మహేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్ నాయకులు దినకర్,వర్షిత్,కిరణ్,వినేయ్,సాయి,రాహుల్ క్రీడాకారులు యువత తదితరులు పాల్గొన్నారు



# సిరిసిల్ల వార్త

## పూర్వ విద్యార్థుల ఆత్మీ సమ్మేళనం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 200809 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో అలనాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. దాదాపు 16 సంవత్సరాల తరువాత అందరూ ఒకే చోట కలుసుకోవడం చాలా సంతోషాన్ని ఇచ్చిందన్నారు. నాటి చదువు నేర్పిన గురువుల వల్లే నేడు వివిధ స్థాయిలో స్థిరడ్డామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కందికట్కూరులో ముందస్తు ఉగాది ఉత్సవాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్తాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో కందికట్కూరు గ్రామంలో ఆదివారం ముందస్తు ఉగాది పండగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వక్తగా ఖండ వ్యవస్థ ప్రముఖ్ కాసుపాక కిషన్ మాట్లాడుతూ ఉగాది పండుగ యొక్క విశిష్టత గురించి వివరించారు. ప్రతి ఇంటిపైన కాషయ ధ్వజాన్ని ఎగరవేయడం, ఉగాది రోజు ఇంటి ముందు కల్లాపి చల్లి ముగ్గులు వేయడం, తోరణాలు కట్టి ఇంటిని శుభ్రం చేసుకోవాలన్నారు. నూతన వస్త్రాలు ధరించి దేవాలయాలను దర్శించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరికి ఉగాది నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ ఉపమండల ప్రముఖ్ రాచకొండ రేవంత్ , ముఖ్య శిక్షక్ సిద్ధం మహేందర్, ప్రార్థన ప్రముఖ్ ధోరి హర్షవర్ధన్, మరియు స్వయం సేవకులు, ప్రశాంత్ రాకేష్ రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## చెప్పుల దండ వేసిన వారిని కఠినంగా శిక్షించాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

తూర్పు గోదావరి జిల్లా నల్లజర్ల మండలం దుబజర్ల గ్రామం గాంధీ కాలనీలో భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పులు దండ వేసిన దుండగులను కఠినంగా శిక్షి ంచాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం డిమాండ్ చేశారు. ఆదివారము గంభీరావుపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పులు దండ వేయడంలో నిజ నిజాలను బయట పెట్టే విధంగా దర్యాప్తు పోలీసులతో కాకుండా మేము కూడా చేస్తామన్నారు. దేశంలో అన్ని కులాలు కూడా అంబేద్కర్ ను ఆధారిస్తుండగా ఇలాంటి సందర్భాల్లో చెప్పులు దండ వేయటం సిగ్గు చేటన్నారు. అని ప్రభుత్వాలు ఇలాంటి వారిని కఠినంగా శిక్షి ంచాలని చట్టాలు కూడా విగ్రహాల జోలికి వస్తే చాలా తీవ్ర పరిణామాలు ఉండేలా చట్ట సవరణలు చేయాలని కోరారు. విగ్రహానికి చెప్పులు దండ వేసిన ఎంతటి వారినైనా ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ తో పాటు దేశ ద్రోహం కేసు నమోదు చేసి జీవితంలో జైలు నుండి బయటకు రాకుండా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రజలకు మంచినీటి సమస్య లేకుండా చూస్తాం

,,వీర్నపల్లి ప్రభాత వార్త

వీర్నపల్లి మండలంలోని లాల్ సింగ్ తండా గ్రామంలో ఆదివారం రోజు వడ్డెర కాలనీలో ప్రజల మంచినీటి సమస్య తీర్చడానికి జిల్లా కలెక్టర్ నిధుల నుండి బోర్ వేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కరీంనగర్ గిరిజన విభాగం కోఆర్డినేటర్ భూక్య గజన్ లాల్ నాయక్ కాంగ్రెస్ పార్టీ మండల సేవాదళ్ అధ్యక్షులు లక్కం బాబు, గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య రాంరెడ్డి,బానోత్ విట్టల్ నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పని నర్సింగం, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# వడగళ్ల వాన వల్ల నష్టపోయిన పంటలను పరిశీలించిన ప్రభుత్వ విప్

**నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం**

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

చందుర్తి మార్చి 23 ప్రభాతవార్త:



వడగళ్ల వాన వల్ల పంట నష్టపోయిన రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు, చందుర్తి మండలంలో శుక్ర, శనివారం వడగళ్ల వానతో పంట నష్టపోగా దేవుని తండా పరిధిలో ఆదివారం నష్టపోయిన వరి పంటలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడగళ్ల వానతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని రైతులు ఎలాంటి ఆందోళన చెద్దవద్దన్నారు,రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో నష్టపోయిన రైతాంగాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు ..కొన్ని ప్రాంతాల్లో 30శాతం మరికొన్ని ప్రాంతాల్లో 50 శాతం పంట నష్టం వాటిల్లిందన్నారు, పంట నష్ట సమాచారం జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగిందన్నారు,కోతకు వచ్చిన పంట పొలాలు నష్టపోవడం రైతులకు బాధాకరమన్నారు. నష్టపోయిన రైతులకు ఎకరాకు పదివేల సహాయాన్ని అందిస్తామన్నారు,గత ప్రభుత్వం వడగళ్ల వాన వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోలేదన్నారుప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతుల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందన్నారు. క్షేత్రస్థాయిలో జిల్లా పరిధిలో ఉన్న అధికారులను ప్రతి మండలంలో నష్టపరిహార నివేదిక తయారు చేయాలన్నారు. రెండు రోజుల్లో గ్రామాల్లో సమగ్ర విచారణ జరిపించి సమాచారాన్ని ప్రభుత్వానికి అందజేయాలన్నారు పంట నష్టం వివరాలను అసెంబ్లీలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వివరించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతును రాజుగా చేస్తుందన్నారు. ఇప్పటికే రెండు లక్షల రుణమాఫీ చేసామన్నారు. రైతులకు మేలైన వంగడాలను అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంట బీమా సౌకర్యాన్ని కల్పించడానికి కృషి చేస్తున్నారన్నారు, వడగళ్ల వాన కురిసిన మరుసటి రోజు అసెంబ్లీ నుంచి గ్రామాలకు చేరుకొని పంటలను పరిశీలించిన ఆది శ్రీనివాస్‌కు రైతులు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి, మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి నాయకులు పొద్దు పొడుపు లింగారెడ్డి, ముస్కు ముకుంద రెడ్డి, నేతికుంట జలపతి,మ్యాకల పర్శరాములు, ఎగోలపు కృష్ణ స్వామి, శ్రీనివాసరెడ్డి, బీరయ్య, వ్యవసాయ శాఖ అధికారులు,రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి కట్టుబడి ఉంది

మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్,ప్రభాత వార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగ పరిరక్షణకు, ప్రజాస్వామ్యానికి కట్టుబడి పని చేస్తోందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.ప్రభుత్వం తరఫున కరీంనగర్ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఇఫ్తార్ విందు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తమతోపాటు సమాజం బాగుండాలన్న కోరికతో పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు ఉపవాస దీక్షను పాటిస్తారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో ఇలాంటి పండుగలు మరింత ఘనంగా జరపాలని అధికారులకు సూచించారు. ఈద్ వేడుకలకు ఇలాంటి లోపాలు లేకుండా ఘనంగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజా పాలన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, తెలంగాణలో అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలు విజయవంతం అయ్యేలా ముస్లింలు ప్రార్థించాలని కోరారు. ఈనెల 25న ముఖ్యమంత్రి హైదరాబాదులో ఇఫ్తార్ విందులో పాల్గొంటారని అన్నారు. కరీంనగర్ జిల్లా అభివృద్ధికి మంత్రి శ్రీధర్ బాబు, తానూ కట్టుబడి ఉన్నామని, రాబోయే రోజుల్లో జిల్లాను మరింత అభివృద్ధి పరు స్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఎ మాట్లాడుతూ కరీంనగర్ లో ఎటువంటి భేద భావాలూ లేకుండా అందరూ కలిసి ఉంటారని అన్నారు. భవిష్యత్తులోనూ ఇదే విధంగా సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని ఆకాంక్షి ంచారు. రంజాన్ నేపథ్యంలో జిల్లాలోని అన్ని ఈద్గాలు మసీదుల వద్ద అవసరమైన ఏర్పాటు చేస్తామని తెలిపారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్షి ్మ కిరణ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ట్రైనీ ఐపీఎస్ వసుంధర, ఆర్డీవో మహేశ్వర్, టీఎన్జీవోస్ అధ్యక్ష కార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి, లక్ష ్మణ్ రావు, ముస్లిం

# భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతీ ఒక్కరిది

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కె కన్వెన్షన్ హాల్ లో ఆదివారం ఏఐసీసీ,పిసిసి పిలుపు మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అమలు పై రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్ తహీర్ బిన్ హాజరయ్యారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ స్వతంత్ర స్వేచ్ఛ ఫలాలను భారత దేశంలోని అందరికీ అందేలా చూడాలి ప్రజా పాలన ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.బీజేపీకి గత ఎన్నికల్లో 400 సీట్లు వస్తె దేశంలో రాజ్యాంగాన్ని మార్చడం ఎజెండాగా పెట్టుకుంది అన్నారు. రాహుల్ గాంధీ దేశంలో ఉన్న వివక్షను రూపంపడం కోసం పాదయాత్ర చేస్తున్నారన్నారు. దేశంలో పేద ప్రజలకు ఉపయోగ పడే ప్రతి పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రారంభం చేసిందన్నారు. బిజెపి విధి విధానాలు ఎండ గడుతూ ముందుకు పోవాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేశామన్నారు. బీసీ కులగణన చేయడం జరిగిందినారు. బీసీ ల జనాభా 56.36 శాతం గా తేల్చడం జరిగిందన్నారు. బిఆర్ఎస్ ఒక రోజులో కుల గణన చేసి చేతులు దులుపుకున్నారు. కుల గణన పైబీజేపీ బిఆర్ఎస్ చేస్తున్న తప్పుడు ఆరోపణలు తిప్పి కొట్టాలన్నారు.మనం చేసిన వాటికి చట్టబద్ధత కల్పించాలన్నారు. బిఆర్ స్ వారు చేసిన సర్వే లో బీసీ ల జనాభా 51 శాతంగా ఉన్నారు.ఇప్పుడు 56 శాతంగా ఉన్నారని తెలిపారు. కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు.తద్వారా విద్య వైద్యం ఉద్యోగ రాజకీయంగా ఎన్నొ అవకాశాలు ఏర్పడతాయి అన్నారు.2025 లో జరిగే దేశ జనాభా లెక్కింపులతో పాటు కుల గణన చేయాలన్నారు. గత పది సంవత్సరాలలో బిఆర్ స్ ఒక్క పథకానికి కూడా సరియిన పాలసి చేయలేదన్నారు.మన రాష్ట్రం నుండి పన్నుల రూపంలో బీజేపీ ప్రభుత్వానికి పంపిస్తే వారు మనకు ఏమి ఇవ్వడం లేదన్నారు.30 సంవత్సరాల ఎస్సీ వర్గీకరణ కూడా అసెంబ్లీలో బిల్లు ఆమోదం పరుచుకోవడం జరిగిందన్నారు. యువత కు స్వయం ఉపాధి కోసం రాజీవ్ యువ



వికాసం ప్రారంభం చేసుకోవడం జరిగిందన్నారు. పేద ప్రజల అభ్యున్నతికి రాజీవ్ యువ వికాసం ఎంతో ఉపయోగపడుతుంది. అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే సారి 5 లక్షల మందికి రాజీవ్ యువ వికాసం ప్రారంభం చేయడం జరిగిందన్నారు..ఇల్లు లేని వారికి పక్కగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్ రుద్రా సంతోష్ , సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి,ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆవేశ్ ఖాన్ , పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్, రాష్ట్ర నాయకులు సంగీతం శ్రీనివాస్, బ్లాక్ అధ్యక్షుడు సూర్య దేవరాజ్, గడ్డం నరసయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో పనులు చెల్లించాలి...
# పట్టణాల అభివృద్ధికి సహకరించాలి

పన్నులు చెల్లించని యజమానులపై చట్టబకారం చర్యలు

జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:పట్టణ ప్రజలందరూ సకాలంలో పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు జగిత్యాల పట్టణంలో విస్తృతంగా జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పర్యటించారు. ఆదివారం రోజున జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలో ఇంటి పనుల వసూలు, ఎల్ఆర్ఎస్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జగిత్యాల పట్టణంలో అత్యధికంగా పన్ను బకాయిలు ఉన్న షాపింగ్ మాల్ లను సందర్శించి, రెండు రోజులలో బకాయిలు కట్టకుంటే సీజ్ చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు.ఈనెల 31 వరకు ఉన్న గడువులో 100 శాతం ఇంటి పన్ను వసూలు చేయడానికి లక్ష ్యంగా పెట్టుకున్నాం గడువు లోపల అందరూ ఇంటి పన్ను బకాయిలు చెల్లించాలి, లేదంటే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని తెలిపారు. పట్టణంలోని వార్డు అధికారులకు లక్ష్యాలను నిర్దేశించి ప్రతి ఒక్క ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుదారుడికి , ఇంటి పన్ను బకాయిదారునికి ఫోన్ చేసి తప్పనిసరిగా మార్చి 31 లోపు ఫీజు చెల్లించేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అత్యధిక బకాయిలు ఉన్న వారిపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.బకాయిలు ఉన్న వారికి నోటీసులు జారీ చేయడం, ఇంకా చెల్లించని వారి ఆస్తులను పురపాలక సంఘ చట్టం - 2019 ప్రకారం సీజ్ చేయడం వంటి చర్యలు తీసుకోవాలని స్పష్టంగా ఆదేశించారు. పట్టణ అభివృద్ధి ప్రజల సహకారంతోనే సాధ్యమని, అందరూ తమ ఆస్తి పన్నులను మరియు ఇతర మున్సిపల్ పన్నులను సకాలంలో చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. 100 శాతం పన్ను వసూలు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ కమిషనర్, బిల్ కలెక్టర్లు, వార్డు అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట, మున్సిపల్ కమిషనర్లు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# మైనార్టీల సంక్షేమ కోసం ప్రభుత్వ కృషి చేస్తుంది

**ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

ధర్మపురి ప్రభాతవార్త:



మైనారిటీల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ అన్నారు.రంజాన్ మాసం సందర్భంగా స్థానిక ముస్లింలకు ప్రభుత్వం పక్షాన ఆదివారం ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో లక్ష ్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని మతాల వారిని సమానంగా చూస్తుందని పేర్కొన్నారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా అర్హులైన ముస్లింలకు రుణాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణ చైతన్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, వేముల రాజేష్, జక్కు రవీందర్, చిలుముల లక్ష ్మణ్ , చీపిరిశెట్టి రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ పరామర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త:

అక్షర ఫౌండేషన్ వ్యవస్థాపకులు కోట కుమార్ తండ్రి సంవత్సరికం ఆదివారం జరుగగా, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కోట కుమార్‌ను, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా ఎన్టీపీసీ కాంగ్రెస్ నాయకుడు నాంపల్లి రాజ్ తండ్రి నాంపల్లి రాజమొగిలి ప్రథమ వర్ధంతిలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్లు ఎండి.ముస్తాఫా, పెద్దెల్లి ప్రకాష్ తదితరులున్నారు.

# సంస్కృతికి ప్రతీకగా అల్ఫోర్స్ వార్షికోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



విద్యార్థులకు నైతిక విలువలతో పాటు సామాజిక అవగాహన చాలా అవసరం అని వాటితో విజయాన్ని పరిపూర్ణంగా సాధించడమే కాకుండా సమాజంలో వ్యాప్తి చెందుతుందని ప్రముఖ రచయిత, యస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కెప్టెన్ డాక్టర్ బి మధుసూదన్ రెడ్డి అన్నారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డితో కలిసి, ఆదివారం రేకుర్తిలోని ఒక ప్రైవేటు వేడుక మందిరంలో అట్టహాసంగా నిర్వహింపబడిన అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ "ఆరోహన్" వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. విద్యార్థులు అన్ని రంగాలలో ముందంజలో ఉండడమే కాకుండా సమాజంలో జరుగుతున్నటువంటి పలు విషయాలను సమగ్రంగా తెలుసుకొని సమాజం పట్ల పూర్తి అవగాహనను కలిగి ఉండాలని చెప్పారు. ముఖ్యంగా నేడు సమాజంలో సాంకేతిక పరంగా అనేక విప్లవాలు చోటు చేసుకుంటున్నయని ఈ విప్లవాల పట్ల చాలా జాగ్రత్త వ్యవహరిస్తూ ముందుకు వెళ్లాలని సూచించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో అమలు చేస్తున్న విద్యా విధానాలు చాలా మార్గదర్శకమని నరేందర్ రెడ్డి ని ప్రశంసించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించి, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ముందుకు పయనియంచాలని తెలిపారు. అల్ఫోర్స్ విద్యా సంస్థలు గత 30 సంవత్సరాలుగా విద్యారంగానికి ఎనలేని సేవలు చేస్తూ సంచలనాత్మక ఫలితాలను నమోదు చేయడం చాలా గొప్ప విషయమని చెప్పారు. ఉపాధ్యాయులు బోధిస్తున్న విషయాలను విద్యార్థులు ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ పట్టు సాధించాలని సూచించారువార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహించినటువంటి పలు ప్రతిభ పాటవ పోటీలలో, క్రీడా పోటీలలో అత్యుత్తమ నైపుణ్యాన్ని ప్రదర్శించిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోచమ్మ తల్లి ప్రజలను చల్లంగా చూడు..

**ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ప్రత్యేక పూజలు**

మానకొండూర్, ప్రభాతవార్త :



ప్రజలను ఆయురారోగ్యాలతో చల్లంగా చూడు తల్లి అంటూ పోచమ్మ తల్లిని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఆదివారం మండల పరిధిలోని ఊటూరు గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలల్లో, గ్రామా రెడ్డి సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల కార్యక్రమం నిర్వహించారు. మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మల్లికార్జున స్వామి, పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ముందుగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు కాంగ్రెస్ నేతలు ఘన స్వాగతం పలికారు. పోచమ్మ తల్లి బోనాలలో భాగంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి బోనం ఎత్తుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రవీందర్ చారి, రెడ్డి సంఘం నాయకులు గోపు శ్రీనివాసరెడ్డి, రేమిడి శ్రీనివాసరెడ్డి, ముదసాని శ్రీనివాస్ రెడ్డి, యాదవ సంఘం అధ్యక్షులు కొంగర్ల శ్రీనివాస్, తిరుమల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, యాదవ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సదాశివపల్లిలో ఘనంగా పోచమ్మ బోనాలు

మానకొండూర్, ప్రభాతవార్త :



కరీంనగర్ కార్పొరేషన్ 7వ డివిజన్, మండలంలోని సదాశివపల్లి గ్రామంలో ఆదివారం పోచ్చమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు ఇంటింటా పోచమ్మ తల్లికి బోనం చేపట్టి డప్పు చప్పుళ్లతో, శివసత్తుల పునకాలతో ర్యాలీ గ్రామ శివారులోని అలయం వద్దకు చేరుకోని బోనాలు సమర్పించారు. పిల్లాపాపలను పాడి పశువులను చల్లంగా చూడు తల్లి అంటూ ప్రజలు వేడుకున్నారు. గ్రామములో పండుగ వాతావరణ నెలకోంది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న బిజెపి మండల అధ్యక్షుడు రాజిరెడ్డి

మానకొండూరు, ప్రభాతవార్త :



మండల పరిధిలోని ఊటూర్ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో దేవాలయంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి మల్లికార్జున స్వామి పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం యాదవ సంఘం అధ్యక్షుడు కొంగర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డికి ఘనంగా సన్మానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింగారపు కుమారస్వామి, రాజు, గంగదేవి శ్రీనివాస్, యాదవ సంఘం నాయకులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## జగిత్యాల క్లబ్ కార్యదర్శిగా రాంగోపాల్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:

జగిత్యాల పట్టణం లో ఆదివారం 20252026 సంవత్సరానికి జగిత్యాల క్లబ్ నూతన కార్యవర్గానికి ఎన్నికల నిర్వహించారు. ఎన్నికల అధికారి ఏ శ్రీధర్ రెడ్డి ఎన్నికైన సభ్యుల వివరాలు ప్రకటించారు .కార్యదర్శిగా ముస్కు రాంగోపాల్ రెడ్డి జాయింట్ సెక్రటరీ సామ హేమేందర్ రెడ్డి కోశాధికారి అనుమల్ల వెంకటరామన క్రీడా కార్యదర్శి పి.అమిత్ కుమార్ ఎన్నికయ్యారు ఎం.సి. సభ్యులుగా బూస ఉమాపతి కుసరి అనిల్‌కుమార్ గడ్డం నారాయణ రెడ్డి పుప్పాల నర్సింగరావు ఆడమల శ్రీనివాస్ రెడ్డి అనుమల్ల సంజయ్ సామ్రాట్ తిరుపురం సాయికృష్ణ ఉప్పు అంజిబాబు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు



# కరీంనగర్ వార్త

## టీయూడబ్ల్యూజే, ఐజేయు మండల అధ్యక్షునిగా ఏకగ్రీవ ఎన్నిక

శంకరపట్నం, ప్రభాత వార్త:



శంకరపట్నం మండలంలో టీయూడబ్ల్యూజే, ఐజేయు నూతన మండల కమిటీ ని ఏకగ్రీవంగా జిల్లా కార్యవర్గ సభ్యుడు గాజుల స్వామి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా బూర్ల రాజు మండల అధ్యక్షునిగా జక్కోజు రమేష్, ఉపాధ్యక్షులుగా బుర్ర సత్యనారాయణ, దామెర సతీష్, కార్యదర్శిగా మాతంగి శ్రీనివాస్ సహాయ కార్యదర్శి గా దేవునూరి రవీందర్ ప్రచార కార్యదర్శిగా పిన్ రెడ్డి తిరుపతి రెడ్డి, సలహా దారుడిగా కొరిమి సంతోష్ ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పనిచేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు జిల్లా కార్యవర్గ సభ్యుడు గాజుల స్వామి భూమయ్య సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతున్న మహిళా కానిస్టేబుల్‌ను పరామర్శించిన సిపి గౌష్ ఆలం

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



నగరం లోని ఓ స్థానిక ప్రయివేట్ ఫంక్షన్ హాలులో ఆదివారం కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిండెంట్ కేటీఆర్ హాజరయ్యారు. కాగా ఈ కార్యక్రమం లో భాగంగా బైక్ తో ర్యాలీ గా వచ్చిన ఒక యువకుడి మోటార్ సైకిల్, అక్కడే బందోబస్తు విధుల్లో ఉన్నరూరల్ పోలీసుస్టేషన్ లో మహిళా కానిస్టేబుల్ పద్మజ (27) పాదాలపైకి దూసుకెళ్లింది. కానిస్టేబుల్ కు గాయాలు కావడంతో ఆమెను చికిత్స నిమిత్తం స్థానిక రెనే ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న మహిళా కానిస్టేబుల్ ను పోలీసు కమీషనర్ ఆదివారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. స్వల్ప గాయమైందని త్వరగానే కోలుకుంటుందని వైద్యులు చెప్పడంతో బాధితురాలికి, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అన్ని రకాలుగా తోడుంటామని హామీ ఇచ్చారు. పోలీస్ కమీషనర్ వెంట రూరల్ ఏసీపీ శుభమ్ ప్రకాష్ , ఇన్స్పెక్టర్లు బిల్లా కోటేశ్వర్ , ప్రదీప్ కుమార్ లు వున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న 160 క్వింటాళ్ల పీడీఎస్ రైస్ పట్టివేత

వీణవంక, ప్రభాతవార్త:

కరీంనగర్ కమిషనరేట్ వీణవంక మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామ శివారులో డీసీఎం వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 160 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంను ఆదివారం కరీంనగర్ కమిషనరేట్ టాస్కోఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. ఈ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తు హుజురాబాద్ మండలం శాలపల్లి గ్రామానికి చెందిన గద్దల రవి వర్మ (26) పట్టుబడ్డారు. విచారణ నిమిత్తం వీణవంక పోలీసుస్టేషన్ కు తరలించామని టాస్క్ ఫోర్స్ పోలీసులు తెలిపారు

# 8 వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేయాలి

## అఖిల భారత తపాలా ఉద్యోగుల సంఘం

జమ్మికుంట/హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

8 వ వేతన సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేయడంతో పాటు పాత పెన్షన్ విధానం(ఓపిఎస్) ని పునరుద్ధరించాలని అఖిల భారత తపాలా శాఖ సంఘం నాయకులు గ్రూప్ – సి అధ్యక్షులు యు. మహేందర్, కార్యదర్శి పి. శ్రావణ్ కుమార్ అన్నారు. ఆదివారం హుజురాబాద్ పట్టణంలో అఖిల భారత తపాలా సంఘం గ్రూప్ సి, పోస్ట్ మెన్, యంటిఎస్ ల ద్వైవార్షిక సమావేశం జరిగాయి. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ తపాలా శాఖ ని ప్రైవేటీకరణ చేసే ప్రక్రియని వేగవంతం చేస్తుందని అన్నారు. తపాలా శాఖ ఒక్కటే కాకుండా ప్రభుత్వ సంస్థలను ప్రజలకి దూరం చేసి ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని అన్నారు. నిరంతరం ఉద్యోగుల శ్రేయస్సుకై పోరాడే ఎన్ఎఫ్పిఈ సంఘ గుర్తింపుని నిబంధనలకు విరుద్ధంగా రద్దు చేసి తపాలా సంస్థ ని 6 శాఖలుగా విచ్ఛిన్నం చేసిందని అన్నారు. ప్రస్తుత తరుణంలో తపాలా శాఖ యొక్క అస్తిత్వాన్ని దెబ్బతీసే కుట్రలు పన్నుతున్నారని, దీనికి వ్యతిరేకంగా ప్రతి ఒక్క సభ్యుడు కంకణబద్ధులై మరింత ఉత్సాహంతో యూనియన్ కార్యకలాపాలలో పాల్గొనాలని కోరారు. అనాదిగా దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలకు సేవలు అందిస్తున్న తపాలా శాఖను కేంద్ర ప్రభుత్వం తన విధానాలతో ప్రైవేటీకరణ చేస్తుందని అన్నారు.




### -- నూతన కార్యవర్గ ఏర్పాటు....

తపాలా శాఖ పి3 అధ్యక్షులుగా పోలు రవి కుమార్, కార్యదర్శిగా జక్కు రజనీకాంత్, కోశాధికారిగా చిలుకమర్రి ప్రవీణ్ లు ఎన్నికయ్యారు. పి4 అధ్యక్షులుగా ఆకినపల్లి రంజిత్, కార్యదర్శిగా సంకటి హరీష్, కోశాధికారిగా ఆడేపు రవి కుమార్ లు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో రిటైర్డ్ నాయకులు సమ్మయ్య, రామస్వామి, సాంబశివ రెడ్డి, కొంరెల్లి, ఉద్యోగులు ప్రభాకర్, రాజమోళి, గోపికిషన్, చంద్రమోహన్, పత్తి అమర్నాథ్ రెడ్డి, ఆంజనేయులు, శ్రావణ్, వేణు గోపాల్, రాజ్ కుమార్, శ్రీనివాస్, రాజు, సత్యం, స్వామి, శివాజీ, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.




## రచయిత సత్యం గౌడ్ కు ఉత్తమ సేవ పురస్కారం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:




హుజురాబాద్ పట్టణానికి చెందిన మానవ విలువల పరిరక్షణ జాతీయ అధ్యక్షులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు, ప్రజాకవి, రచయిత నాగుల సత్యం గౌడ్ ను జాతీయ స్థాయి తెలుగు, వెలుగు సాహితీ వేదిక జాతీయ స్థాయి ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపిక చేసింది. రాబోయే ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని వివిధ రంగాల్లో ఉత్తమ సేవలందించిన వారికి పురస్కారాలను ఎంపిక చేసింది. సామాజిక సేవలు, రచనలు, ఆధ్యాత్మిక బోధనలలో సత్యం గౌడ్ ప్రతిభను గుర్తించి అవార్డుకి ఎంపిక చేసింది. ఆదివారం హుస్నాబాద్ లో సత్యం గౌడ్ కు శాలువాతో సత్కరించి ఉత్తమ సేవ పురస్కారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో టీవి, సినీ నటులు, కవి, రచయిత ఆర్ఎస్ నంద, సంస్థ గౌరవ అధ్యక్షులు పోలోజు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చాణక్య డిగ్రీ కళాశాల 2008 - II పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

చాణక్య డిగ్రీ కళాశాల 2008 – 11 విద్యా సంవత్సరం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. కామర్స్ జనరల్ విభాగం విద్యార్థిని, విద్యార్థులు ఆదివారం స్థానిక పద్మశాలి భవన్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ వారు ఈ స్థాయిలో ఉండడానికి గురువులే కారణమని, గురువులందరిని స్మరించుకుంటూ వారిని శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల కరస్పాండెంట్ విజయ రవీందర్, డైరెక్టర్ బట్టి ప్రభాకర్, డైరెక్టర్ విజయేందర్ రెడ్డి, కామర్స్ లెక్చరర్ ప్రవీణ్ కుమార్, తెలుగు లెక్చరర్ సురేష్, ఎకనామిక్స్ లెక్చరర్ పద్మాలత, కామర్స్ లెక్చరర్ స్వాతి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ విజయ రవీందర్ మాట్లాడుతూ... విద్యార్థిని, విద్యార్థులందరూ మంచి ఉన్నత స్థితిలో ఉండడం గర్వకారణమని, విద్యార్థిని, విద్యార్థులు భవిష్యత్తులో మరింత



ఉన్నత స్థితికి ఎదగాలని కోరుకుంటున్నానని తెలిపారు. అలాగే తమ భవిష్యత్ ఎదుగుదలకి తమ పిల్లల భవిష్యత్ కోసం సరైన క్రమశిక్షణతో మెదిలి భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులను కోరారు.

## గాయత్రి బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ గాయత్రి బ్రాహ్మణ సంఘం ఎన్నికలు ఆదివారం హుజురాబాద్ పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో జరిగాయి. అధ్యక్షులుగా చెన్నూరు సురేష్, ఎలబాక కృష్ణ కుమార్, కార్యదర్శిగా చిట్టెంపల్లి ఉపేందర్ రావు, దామెర అనురాగ్, రోహిత్ లు పోటీపడ్డారు. అధ్యక్షులుగా సురేష్, కార్యదర్శిగా అనురాగ్, రోహిత్ లు ఎన్నికయ్యారు. కాగా ఉపాధ్యక్ష పదవికి కేసి క్యాంపులో అర్చకులుగా పని చేస్తున్న కొదుమగుళ్ల నంద కిషోరాచార్యులు, కోశాధికారి పదవికి భాగవతుల శ్రీకాంత్ శర్మలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారి ఎర్రం శ్రీనివాస్, వెలగందుల సాగర్, నెల్లి లక్ష్మిపతి, జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమిస్తాం

### సిపిఎం జమ్మికుంట మండల కార్యదర్శి శీలం అశోక్

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమిస్తామని సిపిఎం జమ్మికుంట మండల కార్యదర్శి శీలం అశోక్ అన్నారు. సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ 94 వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జమ్మికుంట మండల కార్యదర్శి శీలం అశోక్ మాట్లాడుతూ బ్రిటిష్ వలసవాద నిరంకుశ పాలన నుండి భారతదేశ దాస్య శృంఖలాల విముక్తి కోసం పోరాడిన యోధుడు ఉరి శిక్షను సైతం ఇష్టంగా స్వీకరించినటువంటి పోరాట యోధుడు భగత్ సింగ్ అని అని కొనియాడారు. అతి చిన్న వయస్సులో 24 సంవత్సరాల్లో ఉరి తీయబడినటువంటి వ్యక్తి భగత్ సింగ్ అని, బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీ అసెంబ్లీలో బాంబు పెట్టారనే అభియోగంతో అరెస్టు చేసి జైల్లో వేసినారని తెలిపారు. భగత్ సింగ్ స్ఫూర్తితో వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తూ వారి పోరాటపటిమను స్మరిస్తూ వారికి జమ్మికుంట మండల కమిటి పక్షాన ప్రత్యేక విప్లవ జోహార్లు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటి సభ్యులు వడ్లూరి కిషోర్ కుమార్, జక్కుల రమేష్, సతీష్, గిరవేణి రాజు, సదానందం, కిరణ్, రాజేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలతో చిరుప్రాయంలోనే ఛిద్రం అవుతున్న బాల్యం

### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్



జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

ప్రమాదాలతో చిరుప్రాయంలోనే చిన్నారుల బతుకులు చిద్రమవుతున్నాయని జమ్మికుంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ విచారం వ్యక్తం చేశారు. ఉజ్వల భవిష్యత్ ఉన్న బాలలు 18 సంవత్సరాలు నిండకుండానే వారి ఇష్టానుసారం రోడ్లపై మోటార్ సైకిల్ నడుపుతూ ప్రమాదాలకు కారకులవ్వుతూ, వారు అర్థర్ధరంగా తనువు చాలీస్తు, కన్నవారికి పుత్రశోకము మిగులుస్తున్నారని అంగవైకల్యము తెచ్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి తల్లిదండ్రులు, గురువులు, మేధావులు అందరు చొరవ తీసుకోవాలని మైనారిటి తీరక ముందు తల్లిదండ్రులు పిల్లలకు బైకు లు ఇవ్వరాదని, ఒక వేళ బైకు ఇచ్చినట్లు అయితే వారి మీద కూడా కేసులు నమోదు చేయాలని సూచించారు.

## హుజురాబాద్ లో ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి వేడుకలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ పట్టణంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో ఆదివారం స్వాతంత్ర పోరాట యోధుడు భగత్ సింగ్ 94వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలను అర్పించిన గొప్ప మహనీయులు భగత్ సింగ్ అని, ఆయన చూపిన బాటలో యువత నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్, మండల అధ్యక్ష, కార్యదర్శులు దొమ్మాటి వేణుగోపాల్, రాంపెల్లి రోహిత్, నాయకులు వంశీ, రాజు, మణి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం నియోజక వర్గంను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతా

**రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

గోదావరిఖని, ప్రభాతవార్త:



రాష్ట్రంలో అభివృద్ధిలో అగ్రగామిగా రామ గుండం నియోజక వర్గంను నిలుపుతానని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ అన్నారు. సింగరేణి ద్వారా సుమారు 3 కోట్ల నిధులతో గోదావరి నది తీరం వద్ద ఉన్న సమ్మక్క సారలమ్మ గుడి వద్ద ఈకో పార్క్, రోడ్లు, షెడ్స్, టాయిలెట్స్, సైడ్ వాల్స్, స్నాన ఘట్టాలు, పుష్కర ఘాట్ తదితర మౌలిక వసతులను ఏర్పాటు చేసేందుకు, 98 లక్షల రూపాయలతో జిడికె ఓసిపి 5 పక్కన ఉన్న కబరస్తాన్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, సింగరేణి ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్‌లు ఆదివారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ తెలంగాణలోనే ప్రసిద్ధి చెందిన సమ్మక్క సారలమ్మ జాతర వచ్చే సంవత్సరం ఉన్నందున గోదావరిఖని గోదావరి నది తీరంలో ఉన్నటువంటి సమ్మక్క సారలమ్మ గుడిని ఒక పర్యాటక ప్రాంతంగా చేసేలా సింగరేణి ద్వారా పలు రకాల అభివృద్ధి పనులను ప్రారంభించటం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మహంకాళి స్వామి, పెద్దెల్లి ప్రకాష్, పొలవేణి శ్రీనివాస్, అధికారులు ఎస్ఓటూ జిఎం గోపాల్ సింగ్, డిజిఎం పర్సనల్ కిరణ్ బాబు, జితేందర్ సింగ్, వర ప్రసాద్, వసంత కుమార్, కుమారస్వామి, రాజు, దుర్గ ప్రసాద్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అరకొర వేతనాలతో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులు

**సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య**

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెరగక కొన్ని సంవత్సరాల నుంచి అరకొర వేతనాలతో పనిచేస్తున్నారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కె.రాజ కుమార్ అన్నారు. ఆదివారం గోదావరిఖనిలో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సమావేశం యూనియన్ అధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచడంలో గత ప్రభుత్వం వైఫల్యం చెందిందని, ప్రస్తుత ప్రభుత్వం, యాజమాన్యం ఇచ్చిన హామీ ప్రకారం తక్షణమే వేతనాలను పెంచాలని వారు డిమాండ్ చేశారు. ఈఎస్ఐ అమలు చేయాలని, చట్టబద్ధంగా రావాల్సిన హక్కులను, సెలవులను అమలు చేయాలని, పెనాల్టీ విధానాన్ని రద్దు పరచాలని వారు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటాలకు



కార్యక్రమాలను రూప కల్పన చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎండి అక్బర్ అలీ, ఇన్‌ఛార్జి ముస్కె సమ్మయ్య, నాయకులు మడ్డి ఎల్లా గౌడ్, యర్రగాని కృష్ణయ్య, క్రిష్టాఫర్, రత్నం, చంద్రమౌళి, గౌస్, జెట్టి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సహకార సంఘాలకు ప్రభుత్వం పెద్దపీట

**పెద్దపల్లి మ్మెల్యే విజయ రమణారావు**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు అండగా ప్రభుత్వం ఉంటూ పెద్దపీట వేస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఆదివారం మండలంలోని చిన్నకల్వల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ దేవరనేని మోహన్ రావు అధ్యక్షతన జరిగిన జనరల్ బాడీ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రైతులకు అండగా సహకార సంఘాలు ఎంతో తోడ్పాటును అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని అన్నారు. సంఘంలో రైతులకు సబ్సిడీలో పనిముట్లు యూరియా ఇతర మందులు అందుబాటులో తక్కువ ధరకు ప్రభుత్వం అందిస్తుందని రైతులందరూ వినియోగించుకోవాలన్నారు. సింగిల్ విండో చైర్మన్ దేవరనేని మోహన్ రావు మాట్లాడుతూ రైతులకు మరిన్ని సేవలు అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి సింగల్ విండో చైర్మన్ ల పదవీ కాలాన్ని మరో ఆరు నెలలు పొడిగించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కార్యదర్శి వడ్లకొండ రమేష్, కార్యాలయ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ

గోదావరిఖని, ప్రభాతవార్త:

పవిత్ర రంజాన్ సందర్భంగా వ్యాళ్ల హరీష్‌రెడ్డి (విహెచ్ఆర్) ఫౌండేషన్ ద్వారా తస్నిమ్ భాను, జాహిద్ పాషాల ఆధ్వర్యంలో గోదావరిఖని ఎస్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం 500 మంది నిరుపేద ముస్లిం కుటుంబాలకు రంజాన్‌తోఫా (నిత్యావసర సరుకుల)ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాళ్ల హరీష్ రెడ్డి ఫౌండేషన్ అధ్యక్షులు వ్యాళ్ల అనసూర్య రాంరెడ్డి దంపతులు, బిఆర్ఎస్ రాష్ట్ర మైనార్టీ నాయకులు జమీలుద్దీన్ హాజరై నిరుపేద ముస్లీం కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేశారు. విహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో మరెన్నో కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఆర్ ఫౌండేషన్ జనరల్ సెక్రెటరీ సిగిరి రాము, మైనార్టీ నాయకులు మున్వర్, మీర్ ఫయాజ్ అలీ, హస్సేన్, టిప్పు సుల్తాన్, మొయిన్, పొలాడి శ్రీనివాస రావు, వంశీకృష్ణ, కొండ సురేష్, నర్సింగ రావు, కదార్ల శ్రీధర్, అన్ను, బుర్హాన్ తదితరులున్నారు.

# ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ పరామర్శ

గోదావరిఖని, ప్రభాతవార్త:

అక్షర ఫౌండేషన్ వ్యవస్థాపకులు కోట కుమార్ తండ్రి సంవత్సరికం ఆదివారం జరుగగా, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం కోట కుమార్‌ను, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా ఎన్టీపీసీ కాంగ్రెస్ నాయకుడు నాంపల్లి రాజ్ తండ్రి నాంపల్లి రాజమొగిలి ప్రథమ వర్ధంతిలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్లు ఎండి.ముస్తాఫా, పెద్దెల్లి ప్రకాష్ తదితరులున్నారు.

# గ్రామీణ కళలకు జీవం పోయాలి

**మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దారబోయిన నరసింహం యాదవ్**

జూలపల్లి, ప్రభాతవార్త:



గ్రామీణ ప్రాంతాల్లో నానాటికి అంతరించిపోతున్న కళలకు జీవం పోయాలని మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దారబోయిన నరసింహం యాదవ్ పిలుపునిచ్చారు. కుమ్మరికుంట లో ఈ నెల 30 నుంచి చిరుతల రామాయణం నాటక ప్రదర్శన ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఇంటికో బోనం చొప్పున మహిళలు నెత్తిపై పెట్టుకుని డప్పుచప్పుల మధ్య పోచమ్మ ఆలయానికి వెళ్లారు. దేవతామూర్తులకు బోనాలు నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ క్రమంలో నరసింహం యాదవ్ ఆదివారం ప్రత్యేక పూజలు చేసి కళాకారును అభినందించి మాట్లాడారు తన వంతు సాయంగా 5016/ రూపాయలు నగదు అందజేశారు. గ్రామీణ కళలను ప్రోత్సహించడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పేర్కొన్నారు. మూడు వారాలు కళాకారులు ఉపవాస దీక్షలు చేపట్టి అత్యంత భక్తి శ్రద్ధలతో శిక్షణ పొందడం అభినందనీయం అని కొనియాడారు. చిరుతల రామాయణం నాటక ప్రదర్శన ద్వారా సమాజంలో ఆధ్యాత్మిక చింతన అలవడుతుందని తెలిపారు. రామాయణం చరిత్ర నాటి నుంచి నేటి వరకు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. కాగా చిరుతల రామాయణం నాటక ప్రదర్శన కళాకారులు నరసింహం యాదవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కుంట రాజేశ్వర్ రెడ్డి, కామరాజు, శాతల్ల కాంతయ్య, చీకట్ల కుమార్, సాదుల రాజయ్య, పొన్నం రమేశ్, విలాసాగరపు కుమార్, దిడ్డి శంకరయ్య, ఈర్ల స్వామి, శిక్షకులు మానుపాటి శ్రీనివాస్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి వార్త



# పోచమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**జిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షుడు అన్నయ్య గౌడ్**

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



పోచమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లికి బోనాలను సమర్పించారు. ఇంటింటికి డప్పు చప్పులతో బోనాలను నెత్తిన పెట్టుకొని ర్యాలీగా పోచమ్మ తల్లి దేవాలయానికి చేరుకొని కుటుంబ సమేతంగా గౌడ కులస్తులు పోచమ్మ తల్లికి మొక్కులను సమర్పించుకున్నారు. గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు నెత్తిన బోనం ఎత్తుకున్నారు. డప్పు చప్పులతో బోనాలు ఎత్తుకొని నృత్యాలు చేస్తూ గౌడ కులస్తులు ఎంతో సంతోషం, సంబరాలతో పండుగల పోచమ్మ తల్లి బోనాలను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత అన్నయ్య గౌడ్ , జర్నలిస్ట్లు మంద శ్రీనివాస్ గౌడ్, మంద నాగార్జున ,పొన్నం తిరుపతి గౌడ్, అంతటి సాగర్, అంతటి లక్ష్మణ్, అంతటి సంతోష్, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకానికి వంట పాత్రల పంపిణీ

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి ప్రభుత్వం వంట పాత్రలను పంపిణీ చేసిందని మండల విద్యాధికారి అరెపల్లి రాజయ్య పేర్కొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు వంట పాత్రలు అందించిన రాష్ట్ర ప్రభుత్వం సుల్తానాబాద్ మండలంలోని మొదటి విడుతలో భాగంగా 37 ప్రభుత్వ పాఠశాలలకు మధ్యాహ్న భోజన వంట పాత్రలను సరఫరా చేయడంలో భాగంగా ఆయా పాఠశాలలకు విద్యార్థుల సంఖ్యను బట్టి వంట పాత్రలైన అన్నం , కూర గంజులు, బకెట్స్, బేసిన్స్, సరుకులు నిల్వ చేసే స్టీలు డబ్బాలు, గంటెలు ప్రభుత్వం అందించింది. ప్రభుత్వం ద్వారా మధ్యాహ్న భోజన వర్కర్లకు ఎండిఎం వంట పాత్రలు సరఫరా చేయడం పట్ల మధ్యాహ్నం భోజన కార్మికులు ఆనందం వ్యక్తం చేశారు.

# ఎలైన్ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:

రామగుండం సింగరేణి మెడికల్ కళాశాలలో పని చేస్తున్న సెక్యూరిటీ, శానిటేషన్ స్వీపర్, స్కావెంజర్‌లకు జీవో ప్రకారం వేతనాలు ఇవ్వకుండా శ్రమ దోపిడీకి గురి చేస్తున్న ఎలైన్ కాంట్రాక్టర్ తరుణ్‌పై చర్యలు తీసుకోవాలని ఎఐటియుసి రామగుండం నగర కమిటీ అధ్యక్ష, ప్రధాన ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ ఖరీం, శనిగరపు చంద్రశేఖర్‌లు డిమాండ్ చేశారు. ఆదివారం వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ హిమబిందు వెంటనే స్పందించి కాంట్రాక్టు కార్మికులకు ప్రభుత్వ జీవో ప్రకారం వేతనాలు ఇవ్వకుండా శ్రమదోపిడీకి గురి చేస్తూ నెలకు 11వేల రూపాయలు మాత్రమే ఇస్తున్న కాంట్రాక్టర్‌పై విచారణ జరిపి, అతని సొసైటీ లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం ద్వారా ఒక్క అధికారిని నియమించి కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారించాలని కోరారు.

# త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి

### అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర.. ప్రభాతవార్త** ..గంగాధర మండల పరిషత్ కార్యాలయంలో వేసవికాలంలో చొప్పదండి నియోజకవర్గం లో తాగునీటి ఎద్దడి రాకుండా తీసుకో వలసిన చర్యలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే రానున్న వేసవికాలం సందర్భంగా చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతి గ్రామంలో తాగునీటి ఎద్దడి రాకుండా అధికారుల చర్యలు తీసుకోవాలిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో త్రాగునీటికి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తుంది. గ్రామాల్లో ప్రత్యేక అధికారులు, పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది, ఆర్డబ్ల్యూఎస్ సిబ్బంది, మిషన్ భగీరథ సిబ్బంది సమన్వయంతో పనిచేసి త్రాగునీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని గ్రామాల్లో అవసరం ఉన్నచోట బావుల త్రవ్వకం, బోర్ వెల్స్ వేయించడం, నూతన పైప్ లైన్లు వేయడం, గేట్ వాల్వులు, పైప్ లైన్లో మరమ్మత్తు చేయడం, బోర్ల ఫ్లషింగ్ వంటి వాటిని పూర్తి చేయడానికి నివేదికను తయారు చేయాలి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు తాగునీటికి సంబంధించిన నివేదికను తయారుచేసి ఇవ్వాలని మిషన్ భగీరథ పేరుతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం నానా హంగామా చేసింది. రూ 40 వేల కోట్లు ఖర్చు చేసిన, గ్రామాల్లో పూర్తిగా నీటిని సరఫరా చేయలేదు. తాగునీటి ఎద్దడిని తీర్చడంలో గత ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్ల కోసం అర్హులైన వారిని గుర్తించాలి. క్షేత్రస్థాయిలో అర్హులను గుర్తించి ప్రభుత్వ పథకాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేయాలి. ఈ కార్యక్రమంలో చొప్పదండి నియోజక వర్గం లోని ఆరు మండలాలకు చెందిన మిషన్ భగీరథ అధికారులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు పాల్గొన్నారు.

## చొప్పదండి వార్త



## ఎమ్మెల్యేను కలిసిన సర్కిల్ ఎస్సైలు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి సర్కిల్ పరిధిలోని చొప్పదండి రామడుగు గంగాధర ఎస్సైలు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యమును కలిశారు చొప్పదండి ఎస్ఐగా మామిడాల సురేందర్ రామడుగు ఎస్ఐగా రాజు గంగాధర ఎస్సైగా వంశీకృష్ణ లు బాధ్యతలు తీసుకున్న అనంతరం చొప్పదండి సీఐ ప్రకాష్ గౌడ్ తో కలిసి వారు ఎమ్మెల్యేను కలిశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారితో మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు విధి నిర్వహణలో నిరక్ష్యం చేయవద్దని తెలిపారు ప్రజలతో మమేకమై విధులను నిర్వర్తించాలని అన్నారు

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 2014 16 ఇంటర్ చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్ లో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలు గుర్తు చేసుకొని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు చెప్పిన అప్పటి ఉపాధ్యాయులు ఐలయ్య, రాజమోళి, శరత్ లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పిట్టల నాగరాజు ఆర్మీ, పెద్ది శ్రీను, కళ్యాణ్, రాజశేఖర్, మహేష్, ప్రమోద్ శ్రీధర్ లు పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి

### మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్



**చొప్పదండి ప్రభాతవార్త,** సంస్కృతి సాంప్రదాయాలను అన్ని సామాజిక వర్గాలు కాపాడుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ పిలుపునిచ్చారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలో మాదిగ సామాజిక వర్గం నిర్వహించిన పోచమ్మ బోనాల పండుగలలో ఆయన పాల్గొని పోచమ్మ బోనాలను ఎత్తుకొని అమ్మవారికి బోనాలను చెల్లించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముక్కోటి దేవతలకు ముందుగా పోచమ్మ అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటే శుభప్రదంగా ఉంటుందని అన్నారు అన్ని సామాజిక వర్గాలు వారి వారి సాంప్రదాయాలను కాపాడుకొని భవిష్యత్ తరాలకు అందించాలని సూచించారు ఈ సందర్భంగా మహిళలు పోచమ్మ బోనాలను ఆకర్షణీయంగా వేప కొమ్మలతో అలంకరింపజేసి పసుపు కుంకుమలను రాసి చూడముచ్చటగా బోనాలను శోభయాత్రగా పోచమ్మ గుడికి తీసుకు వచ్చి మొక్కులు చెల్లించారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోనిసాంబయ్య పల్లె గ్రామం లో ఇటీవల అనారోగ్యం తో మృతిచెందిన కట్టెకోల మహంకాళి కుటుంబాన్ని పరామర్శించి చొప్పదండి శాసన సభ్యులు డాక్టర్ శ్రీ మేడిపల్లి సత్యం ఆదేశానుసారం ఐదువేల వేల రూపాయలు నగదులుచొప్పదండి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మృతుడి కుటుంబానికి అందజేశారు మహంకాళి మృతి పట్ల సానుభూతి తెలిపి దిగ్బాంతని వ్యక్తం ఈకార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్,గ్రామ శాఖ అధ్యక్షులు పేరుక శ్రీనివాస్ కాల్వ అనిల్ తదితరులు పాల్గొన్నారు

## మీనాక్షి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త,



నగరంలోని మీనాక్షిసూపర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఆదివారం ఉదయం ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించగా సుమారు 500కు పైగా మందిని వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు మధుమేహం బిపి పలు ఆరోగ్య సమస్యలపై అనుభవం కలిగిన వైద్యులు వైద్య పరీక్షలను నిర్వహించగా ఉచిత మందులను అందజేశారు ఈ సందర్భంగా మీనాకఆసుపత్రి క్రిటికల్ కేర్ వైద్యులు డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు ఎలాంటి చిన్న అనారోగ్య సమస్య ఉత్పన్నమైన వైద్యులను తక్షణమే సంప్రదించి చికిత్స తీసుకుంటే బాగుంటుందని సూచించారు రోగులకు పలు సూచనలు చేశారు సామాజిక సేవలు అందిస్తున్న మీనాక్షి వైద్య సిబ్బందిని యాజమాన్యాన్ని పలువురు ప్రత్యేకంగా అభినందించారు

## కొలిమికుంటలో ఉచిత వైద్య శిబిరం

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని కొలిమికుంట గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ మేరకు కరీంనగర్ లోని సన్ రైజ్ హాస్పిటల్ స్టార్ హాస్పిటల్ సంయుక్తఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా 214 మంది కి ఈసీజీ షుగర్ టెస్ట్ లు చేసి మందులను అందజేశారు ఈ మందులను గౌడ జిల్లా సంఘం అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ తాడేపల్లి సుజాత అందించారు ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల సురేష్ సత్తు శ్రీనివాస్ రాజేందర్ ఏ గొల్లపు రాజు గౌడ్ చుక్కల లక్ష్మణ్ హాస్పిటల్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఉచిత వైద్య శిబిరానికి స్పందన

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని శ్రీకృష్ణ హాస్పిటల్ లో అమిరి శెట్టి కిషన్ స్మారక చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి మంచి స్పందన లభించింది ఈ మేరకు శ్రీకృష్ణ హాస్పిటల్ వైద్యులు సుమారు 300 మందికి పైగా వైద్య పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు డాక్టర్ నరేందర్ సాయిని విద్య ల ఆధ్వర్యంలో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు విద్యారంగంలో విశిష్ట సేవలను అందించి ఎందరో విద్యార్థులకు విద్యా గ్రంధాన్ని అందించిన అమిరిశెట్టి కిషన్ జ్ఞాపకార్థం సామాజిక సేవా కార్యక్రమాలను చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ గట్టు నరేష్ డాక్టర్ కార్తీక్ ప్రముఖ విద్యావేత్త పుస్తక రచయిత అమిరిశెట్టివసంత పాల్గొన్నారు.

# దైనందిన జీవనంలో క్రీడలు తప్పనిసరి

**- కొలనూరు సింగల్ విండో వైస్ చైర్మన్ కాశవేణి మహేష్**
**- క్రీడా సామాగ్రి అందజేత**

కొనరావుపేట, ప్రభాతవార్త:
దయందిన జీవనంలో క్రీడలు ప్రతి ఒక్కరికి అవసరమని కొలనూరు సింగల్ విండో వైస్ చైర్మన్ కాశ వేణి మహేష్ యాదవ్ అన్నారు. 8000 రూపాయల తన సొంత ఖర్చులతో మండలంలోని సుద్దాల గ్రామ క్రీడాకారులకు క్రికెట్ కిట్టు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడారంగంలోని మంచి భవిష్యత్తు ఉంటుందని, చదువులతోపాటు క్రీడలను రాణించాలని, యువకులు సన్మార్గంలో నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు కాశవేణి మమతా మహేష్, జేఏసీ అధ్యక్షులు అంజయ్య, టిఆర్ఎస్ నాయకులు కోరవేణి రవి, మానం సుమన్, సుంకరి నాగరాజు, కుంటెల్లి ఎల్లయ్య, కాశవేణి దేవమల్లయ్య, అలవాల నాగరాజు, హరీష్ అలవాల, కదాస్ నర్సయ్య, సాసాల గంగరాజు, కుంటేల్లి పర్శరాములు, సాసాల రాకేష్, బొల్లు పర్శరాములు, కాశవేణి నాగరాజు, కాశవేణి మధు, అలవాల రమేష్, బాధవేణి రాము, రంజిత్, టీం సభ్యులు అరవింద్, చారీ, అక్షయ్, వినయ్, నితీష్, పవన్, రంజిత్, యోగి, ఆశీర్వాదం,రాజు పాల్గొన్నారు.



## వేములవాడ వార్త

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కొనరావుపేట, ప్రభాతవార్త.



కొనరావుపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన తాడు మల్లేశంకు సిఎంఆర్ఎఫ్ నుంచి 13వేల రూపాయల చెక్ మంజూరు కాగా మాజీ సర్పంచ్ మంతెన సంతోష్ ఆదివారం అందజేశారు. సిఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు చేయించిన ఎమ్మెల్యే కెటిఆర్, వేములవాడ నియోజక వర్గ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి చల్మెడ లక్ష్మినర్సింహ రావుకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగీగల మల్లేశం, మంతెన రమేష్, పారుపల్లి మాధవ రెడ్డి, మంతెన దేవయ్య, బొడ్డు శ్రీను, నాలుక నవీన్, ఉప్పుల గణేష్, మంతెన మనోజ్, పారుపల్లి చందు, ఉప్పుల రాజేశం, సందు రవి, మామిండ్ల కొమురయ్య, బైరగోని మల్లయ్య, కదిర దేవయ్య, కుమ్మరి ప్రసాద్, కామిండ్ల మల్లేశం, బైరగోని రాజు, కామిండ్ల రాజు తదితరులున్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త:



ఇటీవల వడగండ్ల వాన ఈదురు గాలులకు మొక్కజొన్న పంట నేలరాలడంతో రైతులు నష్టపోయారని నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరానికి 40 వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని మండలం మాజీ జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి అన్నారు మండలంలోని అంకంపల్లి గ్రామంలో ఆదివారం ఇటీవల ఈదురు గాలులతో కురిసిన వర్షానికి నేల వాలిన మొక్కజొన్న పంటలను రైతులతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూఅంకంపల్లి గ్రామంలో 30 ఎకరాల వరకు మొక్కజొన్న పంట పూర్తిగా నేలమట్టం అయిందన్నారుప్రభుత్వం గుర్తింపు ఇచ్చిన బయో సీడ్స్ మొక్కజొన్న పంటలతో రైతులకు తీవ్ర నష్టం జరిగిందనిపంట వేపుగా పెరిగి ఆశించిన దిగబడి రాలేదనిబయో సీడ్స్ మొక్కజొన్న పంట పెట్టిన రైతులను ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు స్థానిక నాయకులు రైతులు పాల్గొన్నారు

## నేటి యువతకు భగత్ సింగ్ త్యాగం ఎంతో స్ఫూర్తి దాయకం

గోదావరిఖని, ప్రభాతవార్త:



భగత్ సింగ్ త్యాగం నేటి యువతకు ఎంతో స్ఫూర్తి దాయకమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి సిపిఎం ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ కార్యదర్శి ఎం.రామాచారి అన్నారు. భారత దేశాన్ని పట్టి పీడిస్తున్న బ్రిటిషు వారి పాలనకు వ్యతిరేకంగా భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌లు వీరోచిత పోరాటం చేశారని అన్నారు. ఆదివారంభగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 94 వ వర్ధంతి సభను ఆదివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వేర్వేరుగా చేపట్టారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి అధ్యక్షతన గోదావరిఖనిలో, 2వ డివిజన్ భగత్ సింగ్ కాలనీలో సిపిఎం ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ కార్యదర్శి ఎం.రామాచారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పరాయి పాలన నుండి దేశ ప్రజలకు విముక్తి కలిగించి, స్వేచ్ఛను అందించడంలో భగత్ సింగ్ పోరాటం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమాల్లో గోదావరిఖని వద్ద కె.శివ కుమార్, ఎం.రాజన్న, ఎం.దీప, టి.సుజాత, మల్లయ్య, ఉషాశ్రీ, రజియా సుల్తానా, వాణి, ఇంద్ర, సుగుణమ్మ, దివ్య, రజిత, భాగ్య లక్ష్మి, వరలక్ష్మి, శంకరమ్మ, ఎన్టీపీసీ 2వ డివిజన్ వద్ద నాయకులు గీట్ల లక్ష్మారెడ్డి, ముత్తునూరి సంపత్, కె.నరసింహ చారి, సిహెచ్.ఉపేందర్, డి.తిరుపతి, ఆయిల రవి, మార్తా సంపత్, హలీం బేగ్, మున్నీ సారమ్మ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు

**రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ ప్రదేశాలను సందర్శించిన పోలీస్ అధికారులు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:
రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సురక్షిత ప్రయాణం కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా ఆదివారం వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలోని ప్రమాదకర ప్రాంతాలను (బ్లాక్ స్పాట్) లను సందర్శించి మున్సిపల్, ఆర్ అండ్ బి, హైవే అథారిటీలతో సమన్వయం చేసుకొని రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని ప్రజల విలువైన ప్రాణాలు కాపాడాలని ఆదేశించారు.ప్రమాదకర మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు.స్పీడ్ బ్రేకర్లు, ట్రాఫిక్ సిగ్నల్స్, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు కోసం తగిన సూచనలు చేశారు.ఈ చర్యలు రోడ్ ప్రమాదాలను తగ్గించడానికి, ప్రయాణాన్ని సురక్షితంగా మార్చడానికి తీసుకుంటున్నామని సురక్షిత ప్రయాణం కార్యక్రమం ప్రజల రోడ్డు భద్రతను మెరుగుపరిచేలా ఉంటుందని తెలిపారు. యాక్సిడెంట్ బ్లాక్ స్పాట్స్ ను సందర్శించిన అధికారులు డిఎస్పి రాములు సి.ఐలు సురేష్ కుమార్, కృష్ణ రెడ్డి,రవి, రాం నరసింహారెడ్డి, మరియు ఎస్.ఐ లు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు

**రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ ప్రదేశాలను సందర్శించిన పోలీస్ అధికారులు**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సురక్షిత ప్రయాణం కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా ఆదివారం వివిధ పోలీస్ స్టేషన్ ల పరిధిలోని ప్రమాదకర ప్రాంతాలను (బ్లాక్ స్పాట్) లను సందర్శించి మున్సిపల్, ఆర్ అండ్ బి, హైవే అథారిటీలతో సమన్వయం చేసుకొని రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని ప్రజల విలువైన ప్రాణాలు కాపాడాలని ఆదేశించారు.ప్రమాదకర మలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు.స్పీడ్ బ్రేకర్లు, ట్రాఫిక్ సిగ్నల్స్, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు కోసం తగిన సూచనలు చేశారు.ఈ చర్యలు రోడ్ ప్రమాదాలను తగ్గించడానికి, ప్రయాణాన్ని సురక్షితంగా మార్చడానికి తీసుకుంటున్నామని సురక్షిత ప్రయాణం కార్యక్రమం ప్రజల రోడ్డు భద్రతను మెరుగుపరిచేలా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు వాహనాలు నడిపే వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు:వేగాన్ని తగ్గించాలి - మూల మలుపులను సమీపిస్తున్నప్పుడు వాహన వేగాన్ని తగ్గించి నెమ్మదిగా వెళ్ళాలి. హెచ్చరిక బోర్డులను గమనించాలి - మలుపుల వద్ద ఏర్పాటు చేసిన సైన్‌బోర్డులు, హెచ్చరిక సూచనలను పాటించాలి. హార్న్ ఇవ్వాలి - ముందు వెనుక వాహనదారులకు స్పష్టమైన సంకేతం ఇచ్చేందుకు హార్న్ వాయించాలి. ఓవర్‌టేక్ చేయకూడదు - మలుపు ప్రాంతాల్లో ఓవర్‌టేక్ చేయడం ప్రమాదకరం కాబట్టి, దీన్ని పూర్తిగా నివారించాలి.స్పీడ్ బ్రేకర్లను గమనించాలి రాత్రి సమయంలో హెడ్లైట్లు ఉపయోగించి, అవసరమైన చోట ఇండికేటర్లు చూపించి ప్రయాణించాలి. డ్రైవింగ్‌లో అప్రమత్తంగా ఉండాలి - మొబైల్ ఫోన్ వాడకూడదు, దృష్టి మరలకుండా జాగ్రత్తపడాలి.ఈ సూచనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను తగ్గించుకోవచ్చని, ప్రయాణం సురక్షితంగా ఉండడానికి ఇది ఉపయోగపడుతుందని సూచించారు. యాక్సిడెంట్ బ్లాక్ స్పాట్స్ ను సందర్శించిన అధికారులు డిఎస్పి రాములు సి.ఐలు సురేష్ కుమార్, కృష్ణ రెడ్డి,రవి, రాం నరసింహారెడ్డి, మరియు ఎస్.ఐ లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## వ్యాసరచన పోటీల్లో మూడపల్లి విద్యార్థిని ప్రతిభ

చందుర్తి మార్చి 23 ప్రభాతవార్త:



ఎల్లారెడ్డిపేట మండలంలో గ్రామంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఇచ్చుట క్షమించుటయే నిజమైన మానవత్వం" అనే అంశంపై నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో చందుర్తి మండలం మూడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థిని అక్షర రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయిలో తృతీయ బహుమతి సాధించింది,ఎల్లారెడ్డిపేట మండలంలో రాజన్నపేట లో ప్రారంభించిన శ్రీ సత్యసాయి సేవా మందిరం లో పుట్టపర్తి శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్టుకు చెందిన మేనేజింగ్ ట్రస్టీ ఆర్ .జె. రత్నాకర్ విద్యార్థినికి సర్టిఫికెట్, మోమెంటో అందించి అభినందించారు. మూడపల్లి పాఠశాల విద్యార్థిని అక్షర జిల్లా స్థాయి వ్యాసరచన పోటీల్లో తృతీయ బహుమతి పొందిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేశం ఉపాధ్యాయు లు గుమ్మడి కవిత, అపర్ణ,నవీన్, రమణ, శ్రీనివాస్, ప్రకాష్ విద్యార్థిని అక్షర ను అభినందించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ముత్తారం, ప్రభాతవార్త.
ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో 1988-89లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. పూర్వ విద్యార్థులు అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు. విద్యాబుద్ధులు నేర్పిన అప్పటిఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.



# వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో కెక్కిన మంథని సామూహిక గీతా పారాయణం

మంథని ప్రభాతవార్త:





సనాతన ధర్మ ప్రచార సమితి ఆధ్వర్యంలో ఆదివారం మంథని పట్టణంలో 5000 మంది తో నిర్వహించిన సామూహిక గీతా పారాయణం వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ఎక్కింది. ఆదివారం ఉదయం మంథని పట్టణంలో 5,000 మంది భక్తులతో సామూహిక ఊరేగింపు నిర్వహించిన అనంతరం స్థానిక శివ కిరణ్ గార్డెన్ లో వివిధ ప్రాంతాలకు చెందిన స్వామీజీ ల సమక్షంలో సామూహిక భగవద్గీత పారాయణన్నీ వండర్ బుక్ ఆఫ్ రికాడ్స్ ప్రతినిధులు స్వయంగా వీక్షి ంచి వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో పేరు నమోదు చేసి సర్టిఫికేట్ అందించారు. సామూహిక భగవద్గీత పారాయణ కార్యక్రమానికీ ఉమ్మడి తెలుగు రాష్ట్రా లకు చెందిన వివిధ ప్రాంతాల నుండి అనేక మంది భక్తులు పాల్గొనారు. ఈ కార్యక్రమంలో ఉపన్యాసకులు కసి రెడ్డి వెంకట్ రెడ్డి, వివిధ ప్రాంతాలకు చెందిన స్వామీజీ లు పాల్గొన్నారు. నిర్వహణ కమిటీ అధ్యక్షుడు ఒడ్నాల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహ్నించిన ఈ కార్యక్రమంలో సనాతన ధర్మం ప్రచార సమితి సభ్యులు మేడగోని రాజమోళి గౌడ్, కొత్త శ్రీనివాస్, మంతెన శ్రీనివాస్ తొ పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# మంథని వార్త

# విద్యుత్ ఆర్టిజన్స్ గర్జన జయప్రదం చేయండి

మంథని రూరల్ ప్రభాతవార్త:



విద్యుత్ సంస్థలో పనిచెస్తూన్నా అర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ చేయాలి అని మార్చ్ 25నా ఇందిరా పార్క్ వద్ద ఆర్టిజన్ల నిరసన కార్యక్రమనికీ పిలుపునివ్వడం జరిగిందని టీవీపిసి జేఏసీ పెద్దపెల్లి జిల్లా కో చైర్మన్ దుర్గం విశ్వనాథ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సంస్థలో పనిచేసిన టువంటి ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ పోస్టు లకు కన్వర్షన్ చేయాలని, విద్యార్హతను బట్టి వారికి సబ్ ఇంజనీర్,జేఎల్ఎం,జూనియర్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్ పోస్టులని ఇవ్వాలని అనేక సందర్భాల్లో పోరా టాలు నిర్వహిం చామని గతంలో ఎన్నికల ముందు ప్రస్తుత విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్క పాదయాత్రలో కార్మికులకు హామీ ఇచ్చారు. అదేవిధంగా ముఖ్య మంత్రి దృష్టి కూడా ఈ సమస్యను తీసుకెళ్లడం జరిగింది, మేనేజ్మెంట్ దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగింది, 20వేల మంది ఆర్టిజన్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ చేయకపోతే భవిష్యత్తులో జరిగే పరిమాణాలకు ప్రభుత్వం మేనేజ్మెంట్ బాధ్యత వహించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పేదల పక్షపాత ప్రభుత్వం

**-రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

**-171 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులు**

గోదావరిఖని, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పేదల పక్షపాత ప్రభుత్వమని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రామగుండం నియోజక వర్గంలోని రామగుండం, పాలకుర్తి, అంతర్గాం మండలాలకు చెందిన 171 మంది లబ్ధిదారులకు మంజూరైన 1,71,19,836 రూపాయల విలువజేసే కల్యాణ లక్ష్మి ్మ, షాదిముబారక్ చెక్కులను గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. రామగుండం నియోజకవర్గాన్ని ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేస్తున్నామని అన్నార. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేరు గొప్ప ఊరు దిబ్బ లాగా తయారు చేసిన ఈ ప్రాంతాన్ని సుందరీకరణ చేస్తున్నామని అన్నారు. రామ గుండం అభివృద్ధికి సిఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం బట్టి విక్రమార్క, మంత్రి



శ్రీధర్‌బాబు సహకారంతో కోట్లాది రూపాయల నిధులు తీసుకు వస్తూ అభివృద్ధికి శ్రీకారం చుడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కుమారస్వామి, కాంగ్రెస్ మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, పట్టణ అధ్యక్షుడు బొంతల రాజేష్, ఎండి.ముస్తాఫా, పెద్దెల్లి తేజస్వి ప్రకాష్, బాలరాజ్‌కుమార్, దాసరి ఉమాదేవి సాంబమూర్తి తదితరులున్నారు.

# గండి రంజిత్ కుమార్ సేవలు ప్రశంసనీయం

**-- మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర రావు**

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

గౌడ హక్కుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ గౌడ కులస్తుల అభ్యున్నతికి పాటుపడుతున్న గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ సేవలు ప్రశంసనీయమని మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర రావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన గండి రంజిత్ కుమార్ గౌడ్ ను మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర రావు, జమ్మికుంట సహకార సంఘం అధ్యక్షుడు పొనగంటి సంపత్ లు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులోనే ఉపాధ్యక్ష పదవి బాధ్యతలు చేపట్టి గౌడ కులస్తులకు ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ సహాయ, సహకారాలు అందించడమే కాకుండా గౌడ కులస్తుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న రంజిత్ సేవలు అభినందనీయమని వారు కొనియాడారు. రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గండి రంజిత్ కుమార్ గౌడ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.



# రేణుక దేవి ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖనిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక దేవి ఎల్లమ్మ తల్లి ఆలయంలో ఏప్రిల్ 2, 3, 4 జరుగనున్న విగ్రహ ప్రతిష్టాపన, ఏప్రిల్ 20, 21, 22, 23 తేదీలలో జరుగనున్న బోనాల ఉత్సవాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం గౌడ కులబాంధవులు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మెరుగు హనుమంతు గౌడ్, బొల్లపల్లి రాజమల్లు గౌడ్, బాలసాని స్వామి గౌడ్, వంగ శ్రీనివాస్ గౌడ్, కోట రవి గౌడ్, జనగాం శ్రీనివాస్ గౌడ్, మొడెం సురేందర్ గౌడ్, బండి రమేష్ గౌడ్, బెంది నాగభూషణం గౌడ్, పొన్నం విజయ్ కుమార్ గౌడ్, పొన్నం లక్ష్మణ్ గౌడ్, ఏగోలపు శ్రీను గౌడ్, బాలసాని తిరుపతి గౌడ్, నేరెళ్ళ భీమయ్య, బండారి రవి గౌడ్, మూల అశోక్ గౌడ్, పొన్నం అంజయ్య గౌడ్, గుర్రం గోపి గౌడ్, తాళ్లపల్లి క్రిష్ణ గౌడ్, మాచిడి మహేందర్ గౌడ్, కోడూరి రవి గౌడ్, గున్నాల శ్రీధర్ గౌడ్, నేరెళ్ల బాబు గౌడ్, జనార్దన్ గౌడ్, ఐరనీ చిన్న యాదగిరి గౌడ్, నాగుల రమేష్ గౌడ్, కదిరే సత్తయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మంథని ప్రభాతవార్త:



మంథని పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాయ్స్ హై స్కూల్లో 2001-02 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మంథనిలోని ఎస్ ఎల్ బి ఫంక్షన్ హాల్లో ఆత్మీయ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఒకరికొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించుకున్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులంతా చిందులు వేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అల్లం వీరయ్య,భాగవతుల శంకర్, పవిత్రం భూమయ్య, గిట్ల భరత్ రెడ్డి,నారంభట్ల సుశీల, ఘనుకోట సునీత, విద్యార్థులు బండారి సమ్మయ్య, రావుల సతీష్,రావికంటి రాకేష్,పెంటరి సంతోష్, మీసాల రాజు,మధుకర్, సంతోష్, రవి, అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు మంత్రి పరామర్శ

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం పోతారం గ్రామానికి చెందిన ఎడ్ల శ్రీనివాస్, సత్యనారాయణ తల్లి ఎడ్ల వెంకటమ్మ ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం ఐటీ మంత్రి శ్రీధర్ బాబు వారిని పరామర్శించారు. అదేవిధంగా విలోచవరం గ్రామానికి చెందిన కొరవేన సాయితేజ,దేవర కొండ లక్షి ్మ, ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించి ,ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంత్రి వెంట కాంగ్రెస్ నాయకులు ఉప్పట్ల శ్రీనివాస్ , ఐలి ప్రసాద్,శశి భూషణ్ కాచేతో పాటు పలువురు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ 94వ వర్ధంతి

నెల్లికుదురు.మర్చి 23,ప్రభాతవార్త



నెల్లికుదురు మండల కేంద్రంలో ఆదివారం సిపిఎం ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం నెల్లికుదురు మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు పాల్గొని మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన గొప్ప మహానాయకుడు భగత్ సింగ్ రాజగురు సుఖదేవ్ అని అన్నారు వారి ఆశయ సాధన కోసం యువతి యువకులు దోపిడీ అసమానతలు అవినీతి లేని సమాజాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు వారి యొక్క ఆశయాలను వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రజా ఉద్యమాలు సామాజిక ఉద్యమాలు నిర్వహించాలని ప్రజలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో హెచ్చు వెంకన్న చంద్రయ్య విరమల్లు యాకయ్య బిక్షం వెంకన్న రవి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం

### కృతజ్ఞతాభినందన సభలో ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్

ఎండపల్లి,ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ తోనే సామాజిక న్యాయం జరుగుతుందని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే



అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు ,బీసీలకు 42!! రిజర్వేషన్ పెంపు, ఎస్సీ వర్గకరణ బిల్లులను చట్ట సభల్లో ఆమోదించిన సంధర్భంగా మండలం లోని రాజారాంపల్లి ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, పీసీసీ నాయకులకు,రాష్ట్ర మంత్రులకు, ఏర్పాటు చేసిన నియోజక వర్గ స్థాయిలో కృతజ్ఞతాభినందన సభలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ముందుగా పత్తిపాక కూడలి వద్ద ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ కి ఘనంగా స్వాగతం పలికారు,అక్కడి నుండి ఎస్ ఆర్ కళ్యాణ మండపం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని బీసీలకు 42శాతం రిజర్వేషన్ పెంపు,ఎస్సీ వర్గకరణను చట్ట సభల్లో ఆమోదించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని,గత 30 సంవత్సరాలుగా ఎస్సి వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఏర్పాటు చేసి పోరాటం చేయడం



జరిగిందని, ఆ వర్గీకరణను సాధ్యం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చట్ట సభల్లో ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగిందని,అదే విధంగా బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే విధంగా బిల్లును ప్రవేశపెట్టి ఆమోదించడం జరిగిందని,తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందంటే కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే సాధ్యం అని,,30 సంవత్సరాల దళిత సోదరుల కల ఎస్సి వర్గీకరణను చేసి కాంగ్రెస్ ప్రభుత్వం దళిత సోదరులకు అండగా ఉంటుందని దీమా కల్పించారని ,తాను ఓడిన గెలిచిన ఎల్లప్పుడూ ప్రజల మధ్యనే ఉన్నానని,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కృషి వల్లనే ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ అయ్యానని,ఈ రోజు అసెంబ్లీలో మాట్లడగలుగుతున్నా నని అసెంబ్లీలో చెప్పినప్పుడు సిఎం రేవంత్ రెడ్డి,నన్ను అభినందించడం జరిగిందని,దళితులు పడుతున్న కష్టాలు నాకు తెలుసు కాబట్టే మాదిగ ఉప కులాల వర్గీకరణపై అసెంబ్లీలో 30 నుండి 35 నిమిషాలు మాట్లాడగలిగానని,చేవెళ్లలో ఏర్పాటు చేసిన ఎస్సి,ఎస్టీ డిక్లరేషన్ లో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఎస్సి వర్గీకరణకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ప్రకటించడం జరిగిందని,అధికారంలోకి వచ్చిన వెంటనే సిఎం వర్దీకరణ అంశంపైన అందరి అభిప్రాయాలను తీసుకొని నిర్ణయానికి రావడం జరిగిందని,నేనే రాజు,నేనే మంత్రి,అన్ని మేమే అని 10 సంవత్సరాలు రాజ్యం ఏలిన గత బి.ఆర్.ఎస్ పాలకులు ఎందుకు ఎస్సి వర్గీకరణను చెయ్యలేదో సమాధానం చెప్పాలని,ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధికి నేను ఎల్లవేళలా కట్టుబడి ఉన్నానని,పలు గ్రాంట్ల ద్వారా గ్రామాల్లో రోడ్లు డ్రైనేజీలను ఏర్పాటు చేస్తున్నామని,ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న చెగ్యాం ముంపు బాధితులకు 18 కోట్ల రూపాయల పరిహారాన్ని అందించడం,తిరిగి పునఃప్రారంభం సాధ్యం కాదన్న ధర్మపురిలోని నైట్ కాలేజ్ ను తిరిగి పునఃప్రారంభం చేసుకోవడం, కమ్యూనిటీ వసతి గృహం ఏర్పాటు వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని,ఇంత పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని ఈ సంధర్భంగా తెలిపారు..ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గోపిక జితేందర్ రెడ్డి, పిసిసి కార్యవర్గ సభ్యులు శైలేందర్ రెడ్డి, గాజుల విజయ్, సోమిశెట్టి రమేష్,గెల్లు శ్రీనివాస్, భూసారపు భూమయ్య,ఎమ్మార్పీఎస్ నాయకులు చెన్న కుమారస్వామి,ధర్మపురి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు,

# ధర్మపురి వార్త

## పత్తిపాకలో ఘనంగా నేడు అమరవీరుల దినోత్సవం

### యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

ధర్మారం ప్రభాతవార్త:



ధర్మారం మండలం లో ఈరోజు యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ పత్తిపాక వారి ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ అమరత్వాన్ని గుర్తుచేసుకుంటూ వారికి నివాళులు అర్పించడం జరిగింది.వీరి జీవితం యువతకు స్ఫూర్తిదాయకం దేశం కోసం నవ్వుతూ ఉరికంభం ఎక్కి నాకు నా దేశమే ముఖ్యమని చాటి చెప్పిన వీరికి ఇవే మా ఘన నివాళు ఈ కార్యక్రమంలో యువశక్తి యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రేశవేణి మహేష్, అధ్యక్షుడు సోను, ఉపాధ్యక్షులు రిషి ధీరజ్, జనరల్ సెక్రెటరీ ఆదర్శ్,సిద్ధార్థ్,రాజశేఖర్, రాకేష్,ప్రచార కార్యదర్శి నితిన్ ఇర్ఫాన్, సభ్యులు ప్రశాంత్,మహేష్,అభి, సంతోష్,పాల్గొనడం జరిగింది.

## ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్‌కు వినతి పత్రం అందజేత

ఎండపల్లి,ప్రభాతవార్త:



ఆర్య వైశ్యులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని తెలంగాణ ఆర్య వైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల రమేష్ గుప్తా,ఆద్వర్యంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు, మండలంలోని రాజారాంపల్లి లోని ఎస్సార్ గార్డెన్ లో ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కలిసి ఆర్యవైశ్య కార్పొరేషన్ కు ప్రత్యేక నిధులు కేటాయించాలని వినతి పత్రం అందించడం జరిగింది, వీరి వెంట జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఖడ్గం భాస్కర్, రాయించు సదాశివ్, ముత్యం శ్రీనివాస్, సంతోష్, రవి, కిరణ్, రమేష్, సంతోష్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి

### - ధర్మపురి సిఐ రామ్ నరసింహ రెడ్డి

గొల్లపల్లి ప్రభాతవార్త :



రోడ్డు ప్రమాదాలను అరికట్టి వాహనదారుల విలువైన ప్రాణాలను కాపాడాలని అందుకు అనుగుణంగా మూలమలుపుల వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ధర్మపురి సిఐ రాం నరసింహారెడ్డి అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సురక్షిత ప్రయాణం కార్యక్రమంలో భాగంగా ధర్మపురి సి ఐ రాం నరసింహారెడ్డి గొల్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రమాదకరమైన రోడ్డు మూల మలుపు ప్రాంతాలను పరిలించారు. ఆర్ అండ్ బి అధికారులతో సంబంధించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని ప్రజల విలువైన ప్రాణాలు కాపాడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు .మూల మలుపుల వద్ద హెచ్చరిక బోర్డుల ఏర్పాటు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం కోసం తగిన సూచనలు చేశారు రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రయాణాన్ని సురక్షితంగా మార్చడానికి ఈ యొక్క చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. వాహనాలను నడిపేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సి ఐ కోరారు మూల మలుపులు సమీపిస్తున్నప్పుడు వాహన వేగాన్ని తగ్గించి నెమ్మదిగా వెళ్లాలనిహెచ్చరిక బోర్డులను గమనించి మలుపుల వద్ద ఏర్పాటు చేసిన సైన్‌బోర్డులు, హెచ్చరిక సూచనలను పాటించాలి. మూలమలుపు ప్రాంతాల్లో. ఓవర్‌టేక్ చేయకూడదని – మూల మలుపు ప్రాంతాల్లో ఓవర్‌టేక్ చేయడం ప్రమాదకరం కాబట్టి, దీన్ని పూర్తిగా నివారించాలి.స్పీడ్ బ్రేకర్లను గమనిస్తు వాహనదారులు మలుపులకు ముందుగా ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్లను గమనించి, జాగ్రత్తగా వెళ్లాలి.డ్రైవింగ్‌లో అప్రమత్తంగా ఉండాలి – మొబైల్ ఫోన్ వాడకూడదని దృష్టి మరలకుండా జాగ్రత్తపడాలని ఈ సూచనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని ప్రయాణం సురక్షితంగా ఉండడానికి ఇది ఉపయోగపడుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి ఎస్.ఐ చిర్ర సతీష్, బుగ్గారం ఎస్ఐ ఎం. శ్రీధర్ రెడ్డి మరియు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పరిశీలించిన ప్రభుత్వ విప్

బుగ్గారం ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో గత రెండు రోజుల క్రితం అకాల వర్షాలకు మొక్కజొన్న పంట సుమారు 2 వందల ఎకరాలకు పైగా రైతులు నష్టపోయిన విషయం తెలుసుకొని ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించారు రైతులను అడిగి పూర్తి వివరాలు తెలుసుకున్నారు అనంతరం జిల్లా అధికారులతో మాట్లాడి ఇట్టి పంట నష్ట అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ పరంగా నష్టపరిహారం అందించి రైతులను ఆదుకుంటామని రైతులకు భరోసా ఇచ్చారు ఆందోళనా చెందవద్దని తెలిపారు..కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు వేముల సుభాష్ మండల కార్యకర్తలు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద సహోదరుడు మల్యాల సత్తయ్య గౌడ్ ప్రమాదవశాత్తు చనిపోయిన సందర్భంగా వారి దశదినకర్మ కార్యక్రమానికి మాజీ మంత్రి వర్యులు రాజేశం గౌడ్ కరీం నగర్ జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ తులా ఉమ తెలంగాణ రాష్ట్ర పర్యటకశాఖ మాజీ చైర్మన్ పన్యాల భూపతి రెడ్డి హాజరై కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేయడం జరిగినది.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

### ప్రభుత్వ విప్పు అడ్లూరి లక్ష్మణ్ కుమార్

దర్మపురి, ప్రభాతవార్త:

అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వపరంగా ఆదుకుంటామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.రెండు రోజుల క్రితం కురిసిన వడగండ్ల వానతో రాయపట్నం గ్రామానికి చెందిన పంట పొలాలు పాడైపోగా లక్ష్మణ్ కుమార్ ఆదివారం పంట పొలాలను సందర్శించి వాటిని పరిశీలించారు. అలాగే సంబంధిత జిల్లా అధికారులతో ఫోన్లో మాట్లాడి పంట నష్టంకు సంబంధించి సంబంధిత అధికారులతో మాట్లాడతానని పేర్కొన్నారు.ప్రభుత్వం ద్వారా. నష్ట పరిహారాన్ని ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామని రైతులకు హామీ ఇచ్చారు.



# సిరిసిల్ల పట్టణ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి

## మురికి కాలువలు, చెత్తా చెదారం నిత్యం తొలగించాలి- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:





సిరిసిల్ల పట్టణ పరిశుభ్రతపై ప్రత్యేకంగా దృష్టి సారించామని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ తెలిపారు. సిరిసిల్ల పట్టణంలోని సంజీవయ్య నగర్ కమాన్ వద్ద డ్రైనేజీని కలెక్టర్ ఆదివారం మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య తో కలిసి పరిశీలించారు. ఇక్కడ నీరు నిలవకుండా వారం రోజుల్లోగా చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. పనులు చేపట్టేందుకు ముందు అన్ని సామాగ్రి, మురుగు నీరు వెళ్లేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం పద్మనగర్ లోని ఈటీపీ ప్లాంట్ ను పరిశీలించారు. అక్కడి నుంచి నేరుగా కొత్త చెరువు వద్దకు వెళ్లి, పరిసరాలు పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. చెరువు వద్ద చెత్తా చెదారం, గడ్డి వ్యర్థాలు తొలగింప జేయాలని, నాలా లోని పూడిక తొలగించాలని, మురుగు నీరు నిలిచిన ప్రదేశాల్లో ఆయిల్ బాల్స్, పారిశుధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు. రోడ్ల వెంబడి ఉన్న చెత్త ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. సిరిసిల్ల పందులు కనిపించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పందుల పెంపకం కోసం ఇదివరకే 5 ఎకరాల స్థలం ఇచ్చామని, అయిన బయట ఎందుకు పందులు కనిపిస్తున్నాయని మున్సిపల్ అధికారులపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ శ్రీనగర్ కాలనీలో పర్యటించారు. డ్రైనేజీ సమస్యను స్థానికులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. శ్రీ నగర్ కాలనీ నిర్మించనున్న రోడ్డు మధ్యలో డివైడర్ ఏర్పాటు చేసి, ఇరువైపులా మొక్కలు పెట్టించాలని ఆదేశించారు. డివైడర్ మధ్యలో పూల ఇతర మొక్కలు నాటించాలని పేర్కొన్నారు. సిరిసిల్ల పట్టణంలో ఎక్కడా చెత్తా చెదారం, మురుగు నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఖాళీ స్థలాలు గుర్తించి, వాటికి పన్ను వేయాలని మున్సిపల్ కమిషనర్, అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇక్కడ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న కెటిఆర్...

## - అధికారులు తొలగించారు..కెటిఆర్ అండగా నిలిచారు- టీ స్టాల్ ప్రారంబంతో బాధిత కుటుంబంలో ఆనందం

సిరిసిల్ల బ్యూరో, మార్చి 23, ప్రభాతవార్త ః





అధికారులు తొలగించారు...కెటిఆర్ అండగా నిలిచారు... ఇటీవల చిన్న టీ స్టాల్‌పై కెటిఆర్ పోటో ఉందని ట్రేడ్ లైసెన్స్ లేదంటూ అధికారులు శ్రీనివాస్ అనే వ్యక్తి టీ స్టాల్‌ను తొలగించిన సంగతి తెలిసిందే. ఈ విషయం తెలిసిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు శ్రీనివాస్‌కు అండగా నిలిచారు. కెటిఆర్ పోటో ఉండడంతో టీ స్టాల్ తొలగించడంతో శ్రీనివాస్ కుటుంబం కన్నీరు మున్నీరుగా విలపించడంతో కెటిఆర్ తన సొంత డబ్బులతో కొత్త టీ స్టాల్‌ను ఏర్పాటు చేయించారు. గతంలో బతుకమ్మ ఘాటు వద్ద శ్రీనివాస్ టీ స్టాల్‌ను నడుపుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. బతుకమ్మ ఘాటు వద్దనుంచి టీ స్టాల్ తొలగింపుతో కెటిఆర్ ఆ కుటుంబానికి అండగా నిలిచాడు. పట్టణంలోని గాంధీ చౌక్‌లో కొత్తగా టీ స్టాల్‌ను పెట్టించి ఆదివారం కెటిఆర్ ప్రారంబించారు. దీంతో కెటిఆర్ ఇచ్చిన మాట ప్రకారం టీ స్టాల్ శ్రీనివాస్ కుటుంబానికి ఒక భరోసా కల్పించారు. చిన్న డబ్బాలో ఇప్పటి వరకు టీ స్టాల్ నడుపుకున్న శ్రీనివాస్ కొత్తగా టీ స్టాల్ పెద్దగా ఏర్పాటు చేయించడంతో కెటిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రారంబ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రమణ, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు జిందం చక్రపాణి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా, రాష్ట్ర నాయకులు బొల్లి రామ్మోహన్, గూడూరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# వడగండ్ల వానతో నష్టపోయిన రైతులు ఎవ్వరు అధైర్య పడవద్దు

**రైతన్నలకు అండగా ప్రభుత్వం ఉంటుంది**

**వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను ఆదుకుంటాం..**

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు**

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండలంలోని కొనరావుపేట, జూలపల్లి గ్రామాలలో పర్యటించి ఆకాల వర్షాల కారణంగా నష్టపోయిన పంటలను అధికారులతో, స్థానిక నాయకులతో, రైతులతో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లా డుతూ అకాల వర్షం కారణంగా పెద్దపల్లి నియోజకవర్గంలోని జూలపల్లి మండలంలోని కోనరావుపేట, జూలపల్లి గ్రామాలల్లో, రైతుల వరి, మొక్కజొన్న పంటకు నష్టం జరిగిందని తక్షణమే నష్టపోయిన రైతుల పంట పొలాలతో పాటు మొక్కజొన్నను అంచనా వేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తో పాటు వ్యవసాయ శాఖ కమిషనర్ రామకృష్ణా రావు తో పాటు జిల్లా కలెక్టర్ తో మాట్లాడి నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు కృషి చేస్తామన్నారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న వారు రైతులు ఎప్పుడు నష్టపోయిన పట్టించుకున్న పాపాన పోలేదని ప్రస్తుతం తాము రైతుల పక్షాన నిలబడి వారిని నష్టపోకుండా కృషి చేస్తున్నామన్నారు. అలాగే రైతులందరూ చివరి ఆయకట్టు వరకు నీరు అందేలా చర్యలు తీసుకున్నామని ప్రతి రైతు గుంట భూమి కూడా ఎండిపోకుండా నీరు అందించేందుకు తాను కృషి చేస్తానని ఎట్టి పరిస్థితిలో రైతులు తూములు కాలువ గట్లను ధ్వంసం చేసి నీరును వృధా చేయవద్దని అలా చేస్తే క్రిమినల్ కేసులు నమోదవుతాయని తప్పకుండా ప్రతి రైతుకు నీరును అందించేందుకు సహకరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాల్ రావు, జూలపల్లి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కొమ్మ పోశాలు, లోక జలపతి రెడ్డి, సిరికొండ కొమురయ్య, మండల వ్యవసాయ అధికారిణి ప్రత్యూష, బండి స్వామి, కూసుకుంట్ల రాంగోపాల్ రెడ్డి, ఈర్ల స్వామి, పొన్నం రమేష్, దాడి కుమార్, శాతాళ్ల కాంతయ్య, శ్రీనివాస్, పలు గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త:





రంజాన్ పర్వదినం పురస్కరించుకొని ఆదివారం మంథని లో ముస్లింలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ఐటీ మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలకు కావలసిన సౌకర్యాలు ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వేణు, ఆర్ డీ ఓ సురేష్ , డిటి గిరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి యాదవ్, ఒడ్నాల శ్రీనివాస్, శశి భూషణ్ కాచే, మున్సిపల్ మాజీ చైర్మన్ రమ సురేష్ రెడ్డి ,అజీమ్ ఖాన్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కేటీఆర్

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



సిరిసిల్ల పట్టణంలోని ముస్లిం షాదీఖానాలో ఆదివారం నిర్వహించిన ఇఫ్తార్ విందులో మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే కేటీఆర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎల్ రమణ, పట్టణ అధ్యక్షుడు లింగం చక్రపాణి, గూడూరు ప్రవీణ్, ముస్లిం మత పెద్ద నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వడగండ్ల వానతో నష్టపోయిన రైతులను ఆదుకుంటా

ముఎమ్మెల్యే చింతకుంట

ప్రభాతవార్త ఎలిగేడు:



ఇటీవల కురిసిన వడగండ్ల వానతో వరి మొక్కజొన్న మామిడి పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని రకాల ఆదుకుంటుందని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు ఆదివారం ఎలిగేడు మండలం దూళికట్ట గ్రామంలో వడగండ్ల వానతో నష్టపోయిన మొక్కజొన్న వరి పంటలను పరిశీలించారు గ్రామాల్లో పంట నష్టం పై అంచనా తీసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత శాఖల మంత్రులతో మాట్లాడి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు వీరి వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దుగ్యాల సంతోష్ రావు లతోపాటు రైతులు ఉన్నారు